Volume V - Issue V
May 2022

UESI తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## అలవాట్లను నియంత్రిద్దాం!

# అలవాటు చేసుకుందాం!

అలారమ్ మోగుతుంది, కుమార్‌కు ఇంకా నిద్ర వస్తుంది, కానీ వెంటనే లేచాడు. రాత్రి పడుకోబోయే ముందు తీసి పెట్టుకున్న ట్రాక్ సూట్ వేసుకుని కొద్దిసేపు జాగింగ్‌కి వెళ్లి వచ్చాడు. అలా ఒక సంవత్సరం నుండి వారంలో మూడు రోజులు చేస్తున్నాడు.

లతకు ఆమె భర్తతో గొడవైంది. కోపంతో, విసుగుతో ఆమె వంటగదిలోకి వెళ్లిపోయి, చాక్లెట్ల కవరు బయటకు తీసి, చాక్లెట్లన్నీ తినేసింది. బాధ కలిగిన ప్రతిసారి ఆమె అలానే చేస్తుంది.

కుమార్, లత ఇద్దరిలో ఉన్నది ఒకటే! ఏంటది? వాళ్లు గుర్తించినా గుర్తించకపోయినా వాళ్లిద్దరిలో బలంగా పనిచేసే విషయం ఒకటి ఉంది. దాన్నే అలవాటు అంటారు.

మనం జీవితంలో పెంచుకోవాలని అనుకుంటున్న మంచి అలవాట్లు ఏమైనా ఉన్నాయా? రోజూ ఎక్సర్‌సైజ్ చేయాలి, సరిపడినంత నిద్రపోవాలి, యంపిసి స్టూడెంట్స్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలి లాంటి కొన్ని అలవాట్లు పెంచుకోవడానికి మనం ప్రయత్నిస్తుండవచ్చు.

ఇంకోవైపు చిరుతిళ్లు విపరీతంగా తినడం, ఎక్కువ టైమ్ ఇంటర్నెట్‌కు అతుక్కుపోవడం లాంటి చెడు అలవాట్లు మానుకోవడానికి కూడా ప్రయత్నిస్తుండవచ్చు.

చెడు అలవాట్లు మానుకోవడం కష్టమనే ఒప్పుకోవాలి. ఈ చెడు అలవాట్లు ఎలాంటివంటే చల్లగా ఉన్న రోజు, వెచ్చగా ఉండే బెడ్ మీద దుప్పటి కప్పుకుని హాయిగా పడుకోవడం లాంటివి. పడుకోవడం ఎంత సులువో లేవడం అంత కష్టం. చెడు అలవాటు కూడా అంతే.

మరి మన అలవాట్లను ఎలా మార్చుకోవాలి? మన అలవాట్లు మనకు నష్టం కలిగించకుండా మంచి చేసేలా ఎలా మార్చుకోవాలి?

జీవితంలో అన్నీ వెంటనే మార్చేసుకోవాలని అనిపించవచ్చు. 'ఈ వారంలో నేను రాత్రులు ఆలస్యంగా పడుకోను, ఎక్సర్‌సైజ్ మొదలుపెడతాను, మంచి ఆహారం తీసుకుంటాను, పిబియస్ క్రమం తప్పకుండా చేసుకంటాను అని అనుకోవచ్చు. కానీ అన్నీ ఒకేసారి చేయాలని ప్రయత్నిస్తే ఒక్కటి కూడా చేయలేం! కాబట్టే ప్రతీదీ ఒకేసారి మార్చేసుకోవాలి అని ప్రయత్నించే బదులు మెల్లమెల్లగా మార్చుకోవాలి. అన్ని అలవాట్లు ఒకేసారి మార్చుకోవాలనుకుంటే ఖచ్చితంగా ఒక్కటి కూడా మార్చుకోలేకపోవచ్చు! ఆవిధంగా చేయలేకపోగా నిరుత్సాహం చెందుతాం. కాబట్టి విశ్వాసులమైన మనం అత్యాశకు పోకుండా పరిశుద్ధాత్ముని సహాయంతో మన అలవాట్లను మార్చుకోవచ్చు.

అలాగే, మన చుట్టూ ఉండే పరిస్థితుల, మనుష్యుల ప్రభావం కూడా మనపైన చాలావరకు ఉంటుంది. వాటి వల్ల కూడా మనం మంచి అలవాట్లు పెంచుకోవచ్చు, చెడు అలవాట్లు మానుకోవచ్చు.

"బుద్ధిమంతుడు అపాయము వచ్చుట చూచి దాగును జ్ఞానములేనివారు యోచింపక ఆపదలో పడుదురు." అని బైబిల్ సెలవిస్తుంది (సామెతలు 22:3). చెడు అలవాట్లను మార్చుకోవడానికి కష్టమయ్యే పరిస్థితుల్ని జాగ్రత్తగా తప్పించుకుని, మంచి అలవాట్లు నేర్చుకోవడానికి సహాయం చేసే మంచి పరిస్థితుల్ని కల్పించుకుంటూ మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని తెలివిగా మన అలవాట్లకు తగ్గట్టు మార్చుకోవాలి (2 తిమోతి 2:22).

ఒక కొత్త అలవాటు మొదలుపెట్టాక దాన్ని అలవాటు చేసుకోవడానికి 21 రోజులు పడుతుంది అని చాలామంది అంటారు. నిజానికి, పరిశోధనలు చూపిస్తున్నట్లు పెద్దపెద్ద మార్పులు చేసుకోవడానికి కొంతమందికి తక్కువ సమయం పడుతుంది కానీ, కొంతమందికి ఎక్కువ సమయం పడుతుంది. అది చూసి మనం నిరుత్సాహపడిపోవాలా?

కొత్త అలవాటును పటిష్ఠం చేసుకోవడానికి ఎక్కువ సమయం తీసుకున్నా, ఒకసారి మనం అలవాటు చేసుకున్నాక, ఒక మంచి అలవాటు పెంచుకున్నందుకు సంతోషిస్తాం. కావున, ఏది చేసినా ఎక్కువ కాలం నిలచి ఉండేలా అభ్యాసం చేయాలి. ప్రభువు అట్టి కృపను దయచేయును గాక!

– **కె. జాన్ భూషణం**, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue V, May 2022
A publication of the UESI-TS Publication Trust


## విషయ సూచిక


| | |
|---|---|
| పొరపాట్లు లేని అలవాట్ల కోసం | 4 |
| HABITS, ROUTINES AND RITUALS | 7 |
| SPIRITUAL WORKOUTS | 9 |
| ప్రభువు పరిచారకుడు – క్రీస్తు శిష్యుడైన ఫిలిప్పు | 13 |
| విరమణలోని ఔచిత్యం! | 15 |
| మనసు రాసిన ఉత్తరం | 24 |
| డాన్ రిచర్డ్సన్ | 26 |



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
**Note:** This account is only for VV & Literature purchases

Theme for

June'22 - It changes everything (living simply gives room for love and compassion)

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు



Every single day, we make hundreds of choices without being aware of it. Most of those choices, we make automatically, based on the choices we made yesterday and the day before that. We are creatures of habit, so what habits are you forming today and what impact will they have a year from now?

\- Katherine Walden

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



# పొరపాట్లు లేని అలవాట్ల కోసం

– బ్యాలా హరిబాబు

డ్యూక్ యూనివర్సిటీ వారు అలవాట్లపై పరిశోధన చేసి "Habits - A Repeated performance" అనే ఆర్టికల్‌ను 2006లో ప్రచురించారు. ఒక వ్యక్తి ఒక రోజులో 40% కంటే ఎక్కువ తన అలవాట్లతో రూపొందించబడ్డాడు. అలవాటు అంటే వాడుక/అభ్యాసం "ఏదైన ఒక పనిని మళ్ళీ మళ్ళీ అదే పనిగా క్రమం తప్పక చేయడం"

ప్రతివ్యక్తి తన జీవిత కాలంలో అనేక అలవాట్లు కలిగి వుంటాడు. ఒక్కొక్కరికి ఒక్కో అలవాటు. ఇది వయసునుబట్టి, పరిస్థితుల ప్రభావంతో కొన్ని అలవాట్లు చేసుకుంటారు. "ఏ అలవాటుకైనా వయస్సుతో పనిలేదు.

గత 2 సం॥ నుండి అందరు ఆరోగ్యకరమైన మంచి అలవాట్లు నేర్చుకున్నా, చెడు అలవాట్లకు బానిసలైన వారు లేకపోలేదు. వారి అలవాట్లే వారి మానసిక ప్రవర్తనలో విపరీత మార్పులకు దారి తీసింది. అప్పటి ఆన్‌లైన్ ప్రభావాలైన టీవీ, టాబ్స్, లాప్‌ట్యాప్, స్మార్ట్ ఫోన్, ఆన్‌లైన్ గేమ్స్, సోషల్ మీడియాలకు ఇప్పటికీ

వీటిల్లో ఎక్కువ సమయం గడపడం అలవాటైంది. దీనివల్ల చెడు ఆలోచనలు, తొందరపాటు నిర్ణయాలు, ఒత్తిడి, కృంగుబాటు, ఆందోళన, చిరాకు వంటి మానసిక సమస్యలు పెరిగి, నేరాలు పెరుగుతున్నాయి.

అలవాట్లు అనగానే మనం మంచి, చెడు అని వ్యత్యాసం చేస్తాం. ఇది పూర్తిగా మానసికమైనవి. మంచి అలవాట్ల కన్నా చెడు అలవాట్లే ఆలోచింపదగినవి. ఎందుకంటే "మన అలవాట్లు మన ప్రవర్తన వ్యక్తిత్వం, జీవనశైలి అవుతుంది"


"నీ ఆలోచనలు – నీ మాటలను
నీ మాటలు – నీ చేతలను
నీ చేతలు – నీ అలవాట్లను
నీ అలవాట్లు – నీ శీలాన్ని
నీ శీలం – నీ గమ్యాన్ని నిర్ణయిస్తుంది" అంటారు.

"ఆలోచనలు అంటువ్యాధి లాంటివి".

"నీ జీవితంలో నీ అలవాట్లు మార్చుకొనే కంటే ముందు నీ ఆలోచన విధానం మారాలి."

"నీ ఆలోచనలు ఎంత క్వాలిటీగా వున్నాయో నీ ప్రవర్తన తెలియజేస్తుంది"

ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి అలవాట్లు కలిగివుండాలని నేర్పిస్తారు. చిన్నప్పుడు



నేర్చుకున్న (పొద్దున్నే లేవడం, బ్రష్ చేయడం...) ఈ అలవాట్లను ఆ పిల్లవాడు జీవితాంతం అభ్యాసం చేస్తాడు.

అలాగే "నిన్ను నన్ను సృజించిన దేవుడు, విలువ పెట్టి కొనబడి ఆయన సొత్తుగా చేయబడిన ఆయన పిల్లలమైన మనం చక్కని అలవాట్లు కలిగి జీవించాలని ఇష్టపడుతున్నాడు." రక్షించబడిన తర్వాత ఏ విషయాలైతే దేవుని వాక్యం ద్వారా నేర్చుకున్నామో వాటిని మన జీవితాంతం అభ్యాసం చేయాలని దేవుడు కోరుతున్నాడు (2 తిమో 3:14–15)

## దైవిక అలవాట్లు

దైవిక అలవాట్లు దేవునితో కనెక్ట్ అయి వుండుటకు, సరైన మార్గంలో నడుచుటకు, సరైన నిర్ణయాలు తీసుకొనుటకు సమృద్ధియైన, ఫలభరితమైన, విశ్వాస జీవితం కలిగి ఉండుటకు సహకరిస్తాయి. పాపం చేయకుండా, శోధనలు జయించుటకు దేవుడు మెచ్చే అలవాట్లను అభ్యాసం చేయాలి.

మానవుడు కట్టడలు, ఆజ్ఞలు కలిగి ఎలా జీవించాలో బైబిల్‌లో దేవుడు స్పష్టంగా వ్రాయించాడు. దేవుని వాక్యాన్ని చదువుట, ధ్యానించుట, ప్రార్థించుట మనలను డిస్ట్రాక్ట్ అవకుండా కాపాడతాయి.

## విశ్వాసి అలవరచుకోవలసిన అలవాట్లు

1. దైవభక్తి (2 తిమో 4:7)
2. వాక్యమును హృదయంలో ఉంచుకొనుట (కీర్తన 119:11)
3. హృదయమును శుభ్రపరచుట (యాకోబు 4:8)
4. కీడుకు దూరంగా ఉండుట (1 థెస్స 5:22)
5. యవ్వనేచ్ఛల నుండి పారిపోవుట (2 తిమో 2,:22, 1 తిమో 4:8–16)

## అధిగమించవలసిన అలవాట్లు

"దేవుని కోసం పవిత్రంగా జీవించాలి అనుకునేవారు చాలామంది ఉంటారు కానీ జీవించేవారు తక్కువ మంది." వారు ఎవరంటే "దేవునితో సహవాసం కలిగినవారే, వారు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి జీవిస్తారు."

అలవాట్లు మార్చుకోవాలని రకరకాల ప్రయత్నాలు, ప్రణాళికలు వేసి మన అంచనాలతో తక్షణమే ఫలితం పొందాలని అనేకమంది ఆశిస్తుంటారు. ఉదా॥ సక్సెస్‌ఫుల్ కెరీర్, చదువుల్లో రాణించాలని సంవత్సరం అంతా సమయం వృధా చేసి పరీక్షలకు ముందు నైట్‌ఔట్ చేసి చదవడం – ఒక్క రోజులో విజయం సాధించలేరు. దానికి సరైన ప్రణాళిక, శిక్షణ, అభ్యాసంతోపాటు దృఢ సంకల్పం కలిగియుండాలి.

ఏ విషయాలు/అలవాట్లు మనల్ని డిస్ట్రాక్ట్ చేస్తున్నాయో వాటిని గుర్తించి రాసుకోవాలి. నా అలవాట్లు ఏంటి? వాటి వల్ల నాకు ఫిజికల్‌గా, మెంటల్‌గా, ఆత్మీయంగా కలిగే నష్టం ఏంటి? నాకే కాకుండా నా చుట్టు ఉన్నవారికి నా అలవాట్ల వలన ఇబ్బంది కలుగుతుందా? అని పరీక్షించుకోవాలి.

“

## బైబిల్‌లో విజవంతమైన జీవితం జీవించిన వారి అలవాట్లు, వ్యక్తిత్వం ఎంతో పరిశుద్ధమైనవి, ప్రత్యేకమైనవి.

**యేసు క్రీస్తు మనకు మాదిరి**

యేసు క్రీస్తు ఈ లోకంలో ఉన్నప్పుడు, యవ్వన జీవితంలో ఎలా జీవించాలో చూపించాడు. “ఆయన ఆలోచనలు, మాటలు, క్రియలు, అలవాట్లు, శీలములో పరిశుద్ధంగా జీవించాడు.” యేసుక్రీస్తు బోధలు, పనులు, పరిచర్య, స్వస్థతలు అన్నీ తండ్రి చిత్తాన్ని నెరవేర్చేవిగా మాత్రమే మనం చూస్తాం.

యేసు క్రీస్తుకున్న అలవాట్లు

1. పెందలకడనే లేవడం, ప్రార్థించడం (మార్కు 1:35, 11:1)

ఆయనకున్న అలవాటు ప్రార్థనతో తన పరిచర్యను మొదలు పెట్టుట. దేవునితో సహవాసం కలిగియుండుట.

2) దేవాలయానిక వెళ్ళుట, వాక్యం చదువుట (లూకా 4:16).

యేసు క్రీస్తు మనకు మాదిరిని చూపించాడు. మనందరిని ప్రభావితం చేసాడు.


“బైబిల్‌లో విజయవంతమైన జీవితం జీవించిన వారి అలవాట్లు, శీలం, వ్యక్తిత్వం ఎంతో పరిశుద్ధమైనవి, ప్రత్యేకమైనవి.”

**దానియేలు జీవితపు అలవాట్లు**

నిజదేవుని ఎరుగని ప్రజల మధ్య అన్య దేశంలో దానియేలు యవ్వనుడుగా, యదార్థంగా, పరిశుద్ధతతో కూడిన జీవితం కలిగియున్నాడు. క్లిష్ట పరిస్థితులు, శోధనలు ఎదుర్కొన్నాడు. అయినా ఎక్కడా తను రాజీపడలేదు. హృదయపూర్వకంగా దేవునికి లోబడుటకు నిర్ణయించుకున్నాడు. ఉన్నత కుటుంబంలో నుండి వచ్చిన దానియేలు బుద్ధిమంతుడు, జ్ఞానవంతుడు, సౌందర్యం గలవాడు. యవ్వనుడుగా ఉన్నప్పటికీ దేవుని యందు భయభక్తులు కలిగి ఏ తప్పు లేని యదార్థ జీవితం కలవాడు (దాని 1:3–7). నమ్మకమైన, నిజాయితీ గల రాజీపడని వ్యక్తి. అందుకే దానియేలు దేవుని దృష్టిలో బహు ప్రియుడిగా వున్నాడు (దాని 9:28, 10:11,19).

**దానియేలు విజయవంతమైన జీవితం కలిగియుండుటకు కారణాలు**

1. దేవునితో తనకున్న సహవాసం.
2. ప్రార్థన జీవితం (రోజుకు మూడు సార్లు ప్రార్థించేవాడు)
3. దేవునిపై ఆధారపడటం
4. రాజీపడని జీవితం



5. అపవిత్రపరచుకొనకూడదు అనే దృఢమైన నిర్ణయం
6. దేవుని మాత్రమే సేవించాలనే తీర్మానం
7. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన జీవన శైలి

ఫిలిప్పీ 4:8 ప్రకారం సత్యమైన, మాన్యమైన, న్యాయమైన, పవిత్రమైన, రమ్యమైన, ఖ్యాతిగల వాటిమీద ధ్యానముంచుదాం. దైవిక అలవాట్లు నేర్చుకుని, వాటిని అభ్యాసం చేస్తూ మాదిరికరమైన జీవితం కలిగి, నశించిపోయే విద్యార్థులను ప్రభువు వైపు నడిపిద్దాం. పొరపాట్లు లేని అలవాట్లను అలవరచుకొందాం!

**బ్యాలా హరిబాబు,** వరంగల్



# Habits, Routines and Rituals

- Dr.Prathima Gnanaraj

A habit is an action we do often - regularly and repeatedly. Routine is a regular way of doing things in a particular order. A routine is made of several habits. All of us have habits and most of us have routines – but does this discussion matter? Does it matter to God? Does it matter to us?

Jesus says in Luke 12:7 "Indeed, the very hairs of your head are all numbered" Our hairs matter – so does everything about our life. The way we spend our time, our habits, the routines we practice, and the rituals we follow all matter to God.

Everyone has habits, and several of those habits are done every day. Good habits are the ones that get us closer to our best life and these are very important to becoming successful and happy.

**Jesus had good habits and a good routine**

- He woke up early in the morning (Mk 1:35).
- He prayed regularly (Mk 1:35, Lk 5:16)
- He attended meetings regularly (Lk 4:16).

Our goal in life as Christians is to become more like Jesus with every passing day - this should inspire us to have our habits and routines sorted as Ovid quotes “Habits change into character” (Ovid was a Roman poet).

**Developing good habits and routines – some tips**

- Identify the need for having good habits
- Decide to commit to acquiring them
- Ask for support from family and friends
- Block your time building a habit

**Rituals**

A religious or solemn ceremony consisting of a series of actions performed according to a prescribed order – Google

Old Testament has many rituals mentioned. Jesus nevertheless emphasized inner change, inner purification rather than merely following rituals.

Rituals play a huge part in weddings, ceremonies such as housewarmings, deaths, etc. We can be tempted to follow the course of the world, but the Bible encourages us – “Do not be conformed any longer to the pattern of this world but be transformed by the renewing of your mind” (Rom 12:2).

**1 Corinthians 10:31 says: “So whether you eat or drink or whatever you do, do it all for the glory of God.” In your habits, routines and rituals strive to give glory to God.**

**Dr.Prathima Gnanaraj,** working as a coordinator in St.Peter's Model School, Hyderabad and Graduate in Saidabad zone.

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## Who am I ?

I am your constant companion. I am your greatest helper, or heaviest burden. I will push you onward, or drag you down to failure.

I am completely at your command.

Half the things you do might just as well be turned over to me; and I will be able to do them quickly and correctly. I am easily managed - you must merely be firm with me.

Show me exactly how you want something done, and after a few lessons I will do it automatically. I am the servant of all great people and, alas, of all failures, as well. Those who are great, I have made great. Those who are failures, I have made failures. I am not a machine, though I work with all the precision of a machine plus the intelligence of a person.

You may run me for profit or run me for ruin - it makes no difference to me. Take me, train me, be firm with me.



# Spiritual Workouts

- N.Ch.V. Krishnamacharyulu

Wellness industry has grown into a great multi million dollar business. It offers people solutions and training to combat stress, to maintain emotional health, physical health & glow, desired physical shape (six pack...?). The core of the solution lies in forming good habits in eating and making us to do workouts (physical exercise). It is true that these habits and exercises are profitable resulting in wholesome desired outward shape and make our vital organs function well. Similarly, the Bible prescribes spiritual workouts which will lead us into spiritual health. Doing these workouts regularly forms habits which has indispensable lasting value in the long run. In fact, the profit derived from spiritual exercises are incomparably more valuable. Let us heed to Paul's instruction to Timothy, the young pastor. *"Have nothing to do with godless myths and old wives' tales; rather, train yourself to be godly. For physical training is of some value, but godliness has value for all things, holding promise for both the present life and the life to come".* Note the comparison and contrast, spiritual workouts have value for "all things" and benefit carries even to "Eternity".

Another noteworthy passage to study the importance of spiritual workouts is Philippians 2:13-18 *"13 continue to workout your salvation with fear and trembling, for it is God who works in you to will and to act in order to fulfill his good purpose. 14 Do everything without grumbling or arguing, 15 so that you may become blameless and pure, children of God*

*without fault in a warped and crooked generation. Then you will shine among them like stars in the sky [16] as you hold firmly to the word of life".*

Here Paul exhorts believers to workout their own salvation carefully, with reverence to God. Our "working out" is in response to what God is "working in" us. Everybody has to workout their own. If we miss to workout, we will miss his good purpose of growing into the pure and blameless image of Jesus Christ. Workouts will make us to shine like stars, without any dark spots.

What are these spiritual workouts or disciplines that everyone has to cultivate? First, we must understand that these are not legalistic rules. They are the means, gracious provision for us, given by God. We cannot boast of following them, because provision itself is gracious and will yield results not because of who is doing, or ability of our own, but because of the one who offered them. Just like exercises, these take many forms. But all these forms / habits are different ways of walking in the three vital means offered to us. There are innumerable scripture portions that instructs us to practice these disciplines to the extent that they become our habits, rhythm of our life. these three gracious provisions work together, work in one accord.

**1)God has offered his word, the Bible to us.**

We have to workout on this treasure so that it will work on us. We have to cultivate the discipline of reading, studying, meditating, memorising, applying his WORD. Read the Bible extensively to know its breadth, study for depth, meditate it so that word will captivate, inspire you, memorise for its lasting effect throughout the present day and in future, apply it to live and transform. We must also learn to read/listen various books that help us to understand the Bible better (Psalm 1; 119 Joshua 1:1-9).



**2)God has offered us His Ear, the gracious provision of prayer and worship with our words.**

Scripture teaches that we have to practice personal prayer in secret, corporate prayer, fasting (personally, as a group), family prayer, silence and solitude (Ps 6:9 1 Thes 5:17, Col 4:2, Eph 6:18., Math 7:11).



**3)God has offered HIS Body, the Fellowship.**

The practices include Regular church attendance, active involvement in ministry, practicing humility in relation-ships in thoughts, words and deeds, accepting both encouragement and correction (Eph 2:19, Acts 1:14, 2:42-44, Phil 1:5, Heb 10:24-25).



After Holy Spirit descends on the day of Pentecost, the church devoted to Scripture, Prayer and Fellowship. “They devoted themselves to the apostles’ teaching (Scripture) and to fellowship, to the breaking of bread (Fellowship) and to Prayer (Acts 2:42). It is their daily practice/habit.

Spiritual growth is proportional to our obedient workouts. Growth is not passive. It involves our active participation in the things that God offers us. The Holy Spirit of God always prompts us to continue in these three vital disciplines. He is with us, for us, in us to help us to cultivate these habits. Not only so, He is the one who ensures these obedient habits will yield the desired results, maturity and integrity. The same Holy Spirit who enabled the early church to make world upside - down, will do the same now, if we practice these gracious provisions. So then let us cultivate these habits and live healthier, stronger and impact our fellowships, student community and nation at large.

**Bibliography:** Habits of Grace, by David Mathis

**N.Ch.V. Krishnamacharyulu,** Graduate, Malkajgiri zone, Hyderabad.

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

UESI TELANGANA

# WANTED

## FIELD STAFF FOR UESI-TELANGANA STATE

**Requirement**

1. Two Staff Families
2. Three Staff Coordinators

**Qualification**

1. Born again experience with sound doctrinal convictions.
2. EU background and having definite call for students’ ministry.
3. Any secular degree with computer/English language skills.

**Please Note**

1. Salary will be paid according to the approved pay structure.
2. Send your requisition letter to rajesh4christos@gmail.com
3. Please apply before 7th June 2022.

**- Executive Committee**
UESI-TS

# వార్తలు

**తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (టీఎస్ఎల్‌పీఆర్‌బీ).. పలు విభాగాల్లో పదహారు వేలకు పైగా ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది.**

**కానిస్టేబుల్ పోస్టుల వివరాలు**

కానిస్టేబుల్(సివిల్): 4965
కానిస్టేబుల్(ఏఆర్): 4423
కానిస్టేబుల్(ఎస్ఏఆర్‌సీపీఎల్)(పురుషులు): 100
కానిస్టేబుల్(టీఎస్ఎస్పీ)(పురుషులు): 5010
కానిస్టేబుల్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్): 390
ఫైర్‌మన్ (డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్): 610
వార్డర్(పురుషులు)(జైళ్లు): 136
వార్డర్(మహిళలు)(జైళ్లు): 10
కానిస్టేబుల్(ఐటీ అండ్ కమ్యూనికేషన్స్): 262
కానిస్టేబుల్(మెకానిక్స్)(పురుషులు): 21
కానిస్టేబుల్(డ్రైవర్స్)(పురుషులు): 100
మొత్తం కానిస్టేబుల్ పోస్టులు: 16,027

**ఎస్సై పోస్టుల వివరాలు**

సబ్ ఇన్‌స్పెక్టర్(సివిల్): 414
సబ్ ఇన్‌స్పెక్టర్(ఏఆర్): 66
సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్ఏఆర్ సీపీఎల్)(పురుషులు): 5
సబ్ ఇన్‌స్పెక్టర్(టీఎస్ఎస్పీ)(పురుషులు): 23
సబ్ ఇన్‌స్పెక్టర్(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్)(పురుషులు): 12
స్టేషన్ ఫైర్ ఆఫీసర్(డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్): 26
డిప్యూటీ జైలర్(పురుషులు): 8
సబ్ ఇన్‌స్పెక్టర్(ఐటీ అండ్ కమ్యూనికేషన్స్): 22
సబ్ ఇన్‌స్పెక్టర్(పోలీస్ ట్రాన్స్‌పోర్ట్)(పురుషులు): 3
సబ్ ఇన్‌స్పెక్టర్(ఫింగర్ ప్రింట్ బ్యూరో): 8
మొత్తం ఎస్సై పోస్టులు: 587

**అర్హతలు**

పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పొందిన వారు కూడా అర్హులే.
ఐటీ, కమ్యూనికేషన్ తదితర విభాగాల్లో ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు సంబంధిత విభాగంలో డిగ్రీ/డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులు.
2022 జూలై 1 నాటికి ఆయా కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయోపరిమితి**

కానిస్టేబుల్ పోస్టులకు 18 నుంచి 22 ఏళ్ల మధ్య వయసు వారు అర్హులు కాగా, ప్రభుత్వం మూడేళ్ల వయోపరిమితి సడలింపు అవకాశం ఇవ్వడంతో 25 ఏళ్ల వరకు వయసున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు వయోపరిమితి సడలింపుతో 21 నుంచి 28 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎంపిక విధానం**

ప్రిలిమినరీ రాత పరీక్ష
ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్/ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్
ఫైనల్ రాత పరీక్ష

**నోటిఫికేషన్ వివరాలు**

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో
దరఖాస్తులు ప్రారంభం: 2022 మే 2
దరఖాస్తులకు చివరితేది: 2022 మే 20
వెబ్‌సైట్: http://www.tslprb.in



– డి.రాము

# ప్రభువు పరిచారకుడు – క్రీస్తు శిష్యుడైన ఫిలిప్పు

ప్రభువైన యేసుక్రీస్తు యొక్క12 మంది శిష్యుల వరుస క్రమంలో 5వ వాడు ఫిలిప్పు. ఫిలిప్పు అనే పేరు గ్రీకు భాషలో నుండి వచ్చింది. ఫిలిప్పు అంటే అశ్వ ప్రేమికుడు అని అర్థం. ఈయన క్రీ.శ.3వ సంవత్సరంలో బెత్సయిదా పట్టణంలో జన్మించి, తన 87వ ఏట హైరాపొలిలో చనిపోయినట్లుగా చరిత్ర చెబుతోంది.

సువార్తీకుడును యేసుక్రీస్తు శిష్యుడైన ఫిలిప్పుకు నలుగురు కుమార్తెలున్నారు. వారిలో ఇద్దరు బ్రహ్మచారిణులుగా ఉండి సేవ చేసి స్కిదియాలో చనిపోగా, మరో ఇద్దరూ వివాహం చేసుకొని సేవ చేస్తూ ఎఫెసిలో చనిపోతారు. అయితే, వారందరు తండ్రితో సమానంగా సంపూర్ణ సేవ చేసినట్లు చరిత్ర నిర్ధారిస్తుంది.

**ప్రభువు పిలుపు**

యేసుక్రీస్తు యొక్క 12 మంది శిష్యుల జాబితా మత్తయి 10, మార్కు 3, లూకా 6వ అధ్యాయాంలో చూస్తాం. అయితే యోహాను 1:43లో ఫిలిప్పును ప్రభువు ప్రత్యేకంగా పిలిచినట్లు చూస్తాం. ఫిలిప్పు వలన గ్రీకులోను, ఇటు యూదులలోను సువార్త ప్రచారానికి అనువుగా ఉంటుందని భావించే కాబోలు యేసుక్రీస్తు ఫిలిప్పు ను కనుగొని “నన్ను వెంబడించు” అని చెప్పాడు.

ప్రభువు పిలుపు అందుకున్న ఫిలిప్పు తన స్నేహితుడైన నతానియేలును కనుగొని ఇలా చెప్పాడు “ధర్మశాస్త్రములో మోషేయు, ప్రవక్తలును ఎవరిని గురించి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి. ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు” (యోహాను1:43-45). తర్వాత ఫిలిప్పు కొంతమంది గ్రీకులను యేసుకు పరిచయం చేశాడు. 5 వేల మందికి ఆహారాన్ని పెట్టిన సందర్భం, ఆఖరి భోజన సమయంలోను ఫిలిప్పు మనకు కనబడతాడు.

**ఫిలిప్పు పరిచర్య- సేవా ప్రయాణము**

అపొస్తలుల కార్యములు 8వ అధ్యాయం చూస్తే, అపొస్తలులందరిలోను ఆత్మ సంచారం గల మహిమాన్వితునిగా ఫిలిప్పు మనకు దర్శనమిస్తాడు.

స్తెఫను రాళ్లతో కొట్టబడి చంపబడిన తర్వాత యెరూషలేము సంఘము ఘోర హింసాకాండకు గురవుతుంది. అనేక మంది యూదయ, సమరయ దేశాలకు చెదిరిపోగా క్రీస్తును ప్రకటించడానికి

ఫిలిప్పు యూదయ, సమరయ పట్టణములకు ప్రయాణమయ్యాడు.

సమరయలో అనేకులను స్వస్థ పరచడం ద్వారా గొప్ప సంచలనం సృష్టించాడు. గారడీ చేయు సీమోను సైతం బాప్తిస్మం పొందాడు. అలా సువార్త ప్రచారంలో తలమునకలైన సమయంలో ప్రభువు దూత ఫిలిప్పును దక్షిణంగా యెరూషలేము నుండి గాజాకు పోవు అరణ్య మార్గమును కలిసి కొమ్మని ఆదేశించగా వెంటనే ప్రయాణమయ్యాడు (అపొ.కార్య 8:26).

అప్పుడు ఐతియొపీయుల రాణి కందాకే వద్ద మంత్రిగా, కోశాధికారిగా పనిచేస్తున్న నపుంసకుడు దేవుని ఆరాధనకు యెరూషలేము వచ్చి తిరిగి వెళ్ళుతూ ఆ రథంలో కూర్చొని యెషయా గ్రంధాన్ని చదువుతున్నాడు. "వెళ్లి ఆ రథంలో ఉన్న నపుంసకుని కలవమని" ఆత్మ ఫిలిప్పును ఆదేశించగా వెళ్లెను. పాతనిబంధన వాక్యాన్ని, అతను చదువుతున్న వాక్యాలను చక్కగా వివరించి సువార్త చెప్పగా, ఆ నపుంసకుడు యేసుని దేవుని కుమారుడుగా అంగీకరించి బాప్తిస్మము పొందెను. ఈయన మొట్ట మొదటి యూదేతర వ్యక్తి.

## చరిత్రలో ఫిలిప్పు

ఫిలిప్పు చరిత్రకు సంబంధించి రోమన్ చరిత్ర గ్రంధాలలో ఉన్న కథనాన్ని ఇక్కడ చూడవచ్చు.

ప్రభువు ఆరోహణమైన పిమ్మట స్కిదియా ప్రాంతానికి వెళ్ళిపోయి అక్కడ 20 సంరాలు సువార్త భోధనకై ఫిలిప్పు జీవితాన్ని అంకితం చేసాడు. అక్కడి ప్రజలు అంగారక చిహ్నమైన భయంకరమైన విష సర్పాన్ని పూజించేవారు. వారి మూర్ఖత్వానికి జాలిపడి, సిలువ చేతబట్టి, ఆ సర్పాన్ని అదృశ్యం కమ్మని శపించాడు. అయితే భయంకరమైన విష సర్పం బలిపీఠం నుండి తప్పుకొని, తన విష దంతాల నుండి విషాన్ని వెలిగ్రక్కుతూ పారిపోయినందున అనేక మంది ప్రజలు మరణించారు. అలా మరణించిన వారిలో ఆ రాజ్యపు రాజు కుమారుడు ఉన్నాడు. ఫిలిప్పు తన దైవ శక్తితో అతణ్ణి బ్రతికించెను. పిమ్మట అంగారక దేవత పురోహితులు ఆగ్రహంతో ఫిలిప్పును బలవంతంగా సిలువ వేసి రాళ్లతో కొట్టి చంపారు.

"స్కిదియాలోని హైరాపొలి అనే టర్కీ పట్టణంలో ఫిలిప్పు సమాధి ఉంది. ఈ సమాధి పక్కనే నయాగరా జలపాతం వంటి జలపాతముంది. ఆ రోజుల్లో ఆ జలపాతంలో స్నానం చేసి స్వస్థత పొందిన రోగులు అనేకులున్నారు. ఈ విధంగా వారందరి ద్వారా సువార్త ప్రచారం దేశ దేశాలకు ప్రాకింది" అని ఆ ప్రదేశాలను సందర్శించిన విలియం స్టువర్ట్ మెక్ బర్ని చెప్పాడు.

మూడవ పోప్ జాన్ (560-572) హైరాపొలి నుండి ఫిలిప్పు మృత దేహాన్ని సంపాదించి రోమ్ నగరంలో ఒక చర్చిలో పాలరాతి సమాధిలో భద్రపరచగా, తొలుత దానిని " పరిశుద్ధ అపొస్తలుల చర్చి" అని పిమ్మట " పరిశుద్ధ అపొస్తలులు ఫిలిప్పు, యాకోబుల చర్చి" అని పిలువసాగారు. నేటికీ ఈ చర్చిని పలుదేశాల వాటికన్ యాత్రికులు అత్యంత పవిత్రమైనదిగా భావించి దర్శిస్తూంటారు.

## వ్యక్తిగత అన్వయింపు

- ప్రభువు పిలుపును అర్థం చేసుకొని, ప్రభువుతో సన్నిహితంగా నడిచాడు కాబట్టి గొప్ప కార్యాలు చేసాడు. మనం సైతం ప్రభువు పిలుపును, పరిచర్య దర్శనాన్ని చక్కగా అర్థం చేసుకొంటే ఆయన కొరకు గొప్ప కార్యాలు చేయవచ్చు.
- హింసాత్మక పరిస్థితి, అనేక అవరోధాలు వచ్చిన తన సువార్త ప్రకటన ఆగలేదు. ఫిలిప్పు వలె మనం సైతం సువార్త ప్రకటనను జీవితంలో అనుదిన చర్యగా అభ్యాసం చేయాలి.
- నపుంసకుణ్ణి దేవుని దగ్గరకు నడిపించడంలో తనకున్న వాక్య జ్ఞానం ఏపాటిదో మనం అర్థం చేసుకోవచ్చు. వాక్యం నేర్చుకోవడంలో నిత్య విద్యార్థిగా ఉండాలి.
- ఫిలిప్పు చనిపోయిన తర్వాత కూడా తాను చేసిన పరిచర్య ఎంతోమందిని ప్రభావితం చేసింది. మన పరిచర్య భావితరాలకు బాసటగా, మాదిరిగా ఉండాలి.
- తనతో పాటు తన కుటుంబం మొత్తం సంపూర్ణ సేవలో వాడబడ్డారు. మన కుటుంబాలు సైతం ప్రభువు సేవలో పాల్గొనేటట్లు మంచి ప్రణాళిక కలిగి ఉండాలి.

అట్టి కృప దేవుడు మనందరికీ దయచేయును గాక! ఆమెన్!

(ఈ వ్యాసంలోని కొంత సమాచారాన్ని చార్లెస్ స్పర్జన్ గారు రాసిన "చరిత్ర కారకులు" అనే పుస్తకంలో నుండి తీసుకోవడం జరిగింది)

**డి.రాము,** లెక్చరర్ ఇన్ మాథ్స్, టియస్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు.

## సాక్ష్యం



నేను విగ్రహారాధన చేసే కుటుంబంలో జన్మించాను. నా బాల్యదినాలలో దేవుడు నిజంగా ఉన్నాడా? అనే సందేహముండేది. ఒక రోజు మా సాంప్రదాయ పండుగైన 'శీత్లా' రోజున, మా ఊరివారు నేను ఆ రోజంత ఆడుకున్న రాళ్ళపై రంగును పూసి రాళ్ళనే పూజించడం చూసి చాలా అయోమయానికి గురయ్యాను. రంగును పూయగానే ఆ రాళ్ళలోకి దేవుడు వచ్చేస్తాడా? ఆయన మనల్ని చూస్తాడా? అనే ప్రశ్నలు నన్ను చుట్టుముట్టాయి. ఆ విధంగా నా ఇంటర్మీడియట్ చదువు పూర్తి అయిపోయే నాటికి నా చుట్టూ ఉన్న లోకంలోని మనుషులు జీవించే విధానం, వారి ఉద్దేశ్యాలు మరియు అప్పటికి నాకున్న అనుభవం ద్వారా దేవుడు లేడని తీర్మానించుకొని కష్టపడి పని చేసుకోవడం, మంచిగా బ్రతకడమే జీవిత ఉద్దేశ్యమని నిర్ణయించుకొన్నాను. కాని నా మనస్సులో విశ్వం, మనిషి పుట్టుక గురించిన ప్రశ్న అలానే బలంగా ఉండేది.

వ్యక్తిగతంగా నేను చాలా మంచివాడనని, మంచిగా చదువుతానని, "బాలాజి మంచి బాలుడు" అని మా కుటుంబంతో సహా అందరూ అనుకునేవారు. వాస్తవానికి నాలో వేషధారణ, ద్వేషం, విషపు చూపులు, స్వార్థం, మోహపు చూపులు, నటన, పగ, వ్యసనం లాంటి అలవాట్లు ఉండేవి. అయినప్పటికీ నేను చాలా మంచివాడిని అన్నట్లు గొప్పగా నటించేవాడిని. అయితే, నేను మంచిగా, నీతిగా జీవించాలని చాలా ప్రయత్నాలు కూడా చేసేవాడను. కాని అలా జీవించడం అసాధ్యమనిపించేది. తర్వాత నేను పాల్వంచలో డిగ్రీ జాయిన్ అయ్యాను. కళాశాల హాస్టల్‌లో శ్రీనివాస్ అన్న (ప్రస్తుత సంగారెడ్డి స్టాఫ్) తో పరిచయమేర్పడింది. ఆ విధంగా అన్నతో స్నేహం చేయడం, నా ప్రశ్నలకు అన్న ఇచ్చే సమాధానాలు, ఆయన జీవితం ద్వారా నాకు దేవుని మీద సానుకూల దృక్పథం కలిగింది. తర్వాత అన్న నన్ను 2005లో ఇసికి నడిపించాడు. ఆ క్యాంపులో యేసే నిజమైన దేవుడని మరియు నేను ఘోర పాపినని గ్రహించి మత్తయి 11:28-29 వాక్యం ద్వారా దేవుడు మాట్లాడినప్పుడు యేసును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. తర్వాత ఇయు సహవాసం, అనేకమైన అనుభవాలు (మంచి, చెడు), బాధలు, కఠినమైన కష్టాలు, అపజయాల ద్వారా దేవుడు నన్ను నడిపిస్తూ, ఆదరిస్తూ, నన్ను మారుస్తూ వచ్చాడు. తద్వారా నేను నిజమైన శిష్యత్వాన్ని అర్థం చేసుకున్నాను.

ఇప్పుడు నేను జీవిస్తున్న జీవితం చాలా సంతోషంగాను మరియు ఏమియు కొదువ లేనట్లుగాను (భౌతికంగా) యేసులో సంతృప్తి కలిగి జీవిస్తున్నాను.

నేను మారుమనస్సు పొందిన దినాలలో దేవుడు నాతో యోహాను 12:24-25 వాక్యం ద్వారా మాట్లాడుట వలన ఆయన కోసమే జీవించాలని ఒప్పించబడ్డాను. కావున ఇకపై మిగిలిన జీవితం నా యేసు కోసమే జీవించాలని కృతనిశ్చయంతో కొనసాగుతున్నాను. అనేక సందర్భాలలో దేవుడు పదే పదే ఆయన వ్యాకం (మత్తయి 9:36-38, మార్కు 8:35) ద్వారా మరియు నా గురించి తెలసిన కొంత మంది సహోదరుల ద్వారా దేవుడు స్పష్టంగా మాట్లాడుట వలన నేను చేస్తున్న ఉద్యోగమును మానేసి ఆయన పని నిమిత్తం పూర్తి కాల సేవకు రావాలని నిర్ణయించుకొని గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా జాయిన్ అయ్యాను. కావున దయచేసి దేవుని చిత్తం నా జీవితంలో పరిపూర్ణం చేయబడాలని నా కొరకు మరియు నా కుటుంబం కోరకు ప్రార్థించవలసినదిగా మనవి చేయుచున్నాను.

బాలాజి, గ్రాడ్యుయేట్ హెల్పర్, హయత్ నగర్ జోన్


ADMISSIONS OPEN FOR 2022-23
Dr. BRR's
The academy of EXCELLENCE
GEN
Medical &
GLORY TO GOD FOR HIS FAITH FULNESS AND ABUNDANT BLESSI
Dear Brothers/ Sisters in Christ Greetings from Dr. B.Raja Ratnam to all of you in the name of our Lord and
in your prayers. We are able to run this institute successfully only by the Grace of God withstanding the tou
worship service, EBS, BBS, EC, DT and LT programmes being conducted in our campus.
D.Joseph Samuel
RIMS - Ongole
Cell : 7661052421
Basha -MBBS
Ananthapur Medicl Colg
7680085869
Bhavana - MBBS
AIIMS - Raipur
8688514956
Nikhilesh - MBBS
KMC - Kurnool
7794942739
M. Jyothsna
MBBS - KMC-Guntur
9848332137
Blesson
MBBS - SRMC-Nandyal
9490552348
Bhargav
MBBS - VISWABARATHI - Kurnool
9391617237
Lal Chand
MBBS - SVIMS - Tirupathi
9000390178
Venkata Sai
MBBS - ANANTPUR MEDICAL Colg
9959852924
Uday Kumar
MBBS - ACSR - Nellore
Monalisa
MBBS - GMC - Nalgonda
Jerusha joseph
BVSC - Proddatur
7416762409
CH. Anupada
BVSC - Proddatur
9701712443
Yashes chandra
Ag.BSC - ANGRAU Bapatla
6305514399
Vanya Sri
Pharm-D Vijaya Colg Vijayawada
6300862259
J. Jayanth
Horticulture - Dr YSRHU
7075827021
Ujwal Manoj
Horticulture - Dr YSRHU
8096616383
GraceMahlah
BTech - SRKR - Bhimavaram
9100399817
Neethi Jerusha
Vishnu Eng. Colg Bhimavaram
9491171842
K. Koushik
NIT - Durgapur
8919561815
Ranjith
NIT - Caulicut
7702070020
Sofia Prabha
GFTI - NIT - Pondicherry
9885435559
Kumar Babu
GFTI - NIT - Pondicherry
9618754346
R. Jacob Arpan
B,Tech. - RVRJC - Guntur
7780699472
M. Isaac Srihas
B,Tech. - PVPS - Vijayawada
9493857545
Vishesh
BTech - PULLAREDDY - Kurnool
9989003801
Ashish Paul
SRM - Chennai
BiPC stream :
No. of students admitted – 100
No. of students withstood Corona a
physically from GENESIS – 46
No. of seats achieved : M.B.B.S - 2
AGRICULTURE - 03, HORTICULTURE
70% SU

ESIS
ademy of Excellence
T Academy

**MANAGING DIRECTOR**
# Dr. B. RAJARATHNAM
# 7330848144

## S SHOWERED UPON GENESIS SINCE INCEPTION (2018) TO TILL DATE

**ur, Jesus Christ . I extend my whole hearted thanks to each one of you who remembered Dr BRR's GENESIS ituations of Corona. Our students are excelling in studies as well as in spiritual standards through the regular**


**Pavan Teja**
MBBS - PES-MC-kuppam
6304204603


**Amulya Ratna**
MBBS - AMC - Ananthapur
9177811128


**Yemima Grace**
MBBS - St.Johns,Bglr
9491133767


**Sathvik Isaac**
MBBS - St. Johns, Bglr
9441948795


**G. Jayanth**
MBBS - KMC - Kurnool
9652825411


**M.Rhoda Gideon**
MAMATA - Medical college, Hyd
9866652120


**Sandhya**
MBBS - SVIMS - Tirupathi
9014075868


**Kavya**
MBBS - MALLAREDDY - Hyd
9848067989


**Sony**
MBBS - NARAYANA MEDICAL Colg
7702070020


**S. Yeswanth**
MBBS - OSMANIA MEDICAL Colg
9849475615


**N. Yeswanth**
MBBS - MAHARAJA MEDICAL Colg
8639705656


**Jahid**
MBBS - ASRAM MEDICAL Colg - ELR
9573159140


**D. Harshavi**
Horticulture - Dr YSRHU
9492971570


**Mercy**
Community Science ANGRAU
9491133767


**D. Amulya**
Home Science - ANGRAU
9866949975


**Philomina**
BTech - SRKR - Bhimavaram
7075213720


**Gracy**
JNTU Ananthapur
7013760620


**V. Charan Sree**
JNTU - Ananthapur
7075806568


**Benjamin Royal**
JNTU - Pulivendula
9010352077


**Raj Kumar**
JNTUH
9676356325



**P. Moses Donald**
**IITian - Karagpur**
**9515449489**

## ievements of Dr BRR's GENESIS – 2021

**ppeared for NEET**

**TERINARY - 02,**
**, OTHERS - 02**

**ESS**

### MPC Stream :

**No. of students admitted – 30**
**No. of students withstood Corona and appeared for JEEMAINS physically from GENESIS – 12**
**No. of seats achieved : IIT - 01, NIT - 04, JNTU - 04, OTHERS - 03**

**100% SUCCESS**



షెపర్డ్ సెల్

# విరమణలోని ఔచిత్యం!

ఉద్యోగం పురుష లక్షణం అని కాకుండా ఈ రోజుల్లో అందరి లక్షణం అంటే అతిశయోక్తి కాదేమో! చదువున్నా లేకున్నా ప్రతి ఒక్కరూ తహతహలాడేది సంపాదన కొరకే.

ఐతే చదువుకున్న వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాన్వేషణ చేస్తుంటే చదువు లేని వారు సంపాదన కోసం చదువుకున్న వారి పంచన సేవకులుగా, పనిమనుషులుగా కొనసాగుతున్నారు.

ఏదైతేనేం! ఉద్యోగాల నేపథ్యం సమాజంలో ఇలా పరఢవిల్లుతుంది.

ఇక్కడే ఒక ఆలోచన... నిరంతరం ఉద్యోగాలతో కుస్తీ పట్టే ఉద్యోగులు ఆయా సమయాల్లో మరి ముఖ్యంగా చెప్పాలంటే – ఉద్యోగం చరమాంకంలో– విరమణ తర్వాత ఎలా సమయం సద్వినియోగం చేసుకోవాలి? విరమణ తరువాత ఆర్థిక ఫలాలు ఎలా మదుపు చేయాలి అనే ఆలోచనలలో భవిష్యత్ ప్రణాళికలతో ఉద్యోగాల్లో ఉదాసీనంగా ఉన్నా... పై ఆలోచనలతో కాస్త చురుకుదనం క్రొత్త ప్రణాళికలు మెదడును తొలుస్తూ, ఉరకలెత్తిస్తూ ఉంటాయి.

**పై విషయాలు సాధారణం అనిపించినా!**

యేసు ప్రభువు రక్తంలో కడగబడిన విశ్వాసుల ఆలోచనల్లో విరమణ అనే మంచి అవకాశాన్ని మనం భార్యభర్తల కొరకు, పిల్లల భవిష్యత్తు కొరకు ప్రభువు పని కొరకు – ఇతరత్ర రాబడి కొరకు ఉపయోగించాలి. ఎందుకంటే మనం మన ద్రవ్యాన్ని వడ్డీకివ్వం. కాబట్టి బైబిల్ కట్టుబాట్లలోనే ఎలా రాబడి పెంచాలి? ఆ రాబడిని ఎలా ప్రభువు సేవలో వాడాలి, అనే ఆలోచనలకు ఆస్కారం పెరుగుతుంది.

దీనికి గాను.... ఉద్యోగాలలో ఉన్నప్పుడే ఆయా సమయాల్లో సన్నివేశాలలో దీనికి సంబంధించిన ఆర్టికిల్స్ చదివినప్పుడే లేక ముందే విరమణ చేసిన వారి పంథాలను గమనిస్తున్నప్పుడే మనసుల్లో బీజం పడుతుంది. ఇక విరమణతో ఆచరణే!

అందుకుగాను ప్రభువుతో మనకున్న సంబంధాన్ని ఆసరా చేసుకొని విరమణ తర్వాత మనల్ని మనం ఒక పటిష్ఠ ప్రణాళికలోనికి చేర్చుకోవడమే. ఎందుకంటే, విరమణ ఉద్యోగానికే గాని పరిచర్యకు కాదు. దేవుని సేవకులు, ప్రభువు శిష్యులు పరిచర్య విరమణ చేసింది లేదు కాని పరిచర్యలో జీవితాలనే విరమింపజేసారు.

ఉద్యోగ విరమణ తరువాత సమయం – ఆలోచన అవకాశం – అవసరం బహుశ ద్రవ్యం మొదలగునవి అందుబాటులోనే ఉంటాయని అంచనా. ఎటొచ్చి ఆరోగ్యం విషయంలోనే కొంత సరిచూసుకోవాలి.

ఒకవేళ రచనా నైపుణ్యం ఉంటే వారికి మన దర్శనాన్ని అందిసూ పరిచర్యలో చురుకుగా పాల్గొనేలా చేయాలి. తమ రచనావ్యాసంగాన్ని కొనసాగిస్తూ

ఇతరులను ఆత్మీయంగా బలపరచాలి. వాహన సౌకర్యం ఉంటే అంతర్ జిల్లా, రీజియన్, రాష్ట్రంలోని స్టూడెంట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్‌ను, కుటుంబాలను దర్శిస్తూ, దృఢపరచి, జీవితాలను కట్టాలి (అపొ.కార్య 18:3). సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలకు సంబంధించి డేటా మరియు బయోడేటా సేకరించడం, ప్రార్థించడం – సమన్వయపరచడం చేయాలి. ఇతర ప్రాంతాలలో ఉన్న విశ్వాస కుటుంబాలకు, నూతన గ్రాడ్యుయేట్స్‌కు మెంటరింగ్ అనే పాత్ర పోషించడం, వారి ఆర్థిక, ఆరోగ్య విషయాలలో సలహాలిస్తూ వారిని నూతన బలంతో, భావాలతో ప్రభువు వారి పునరుత్థాన బలంతో ఆయన శ్రమలలో పాలిభాగస్తులుగా చేయాలి. ఇక్కడ ఇంకో కోణంతో ఆలోచించవచ్చు. ఎప్పుడూ మనమే కాకుండా యువ గ్రాడ్యుయేట్స్‌లో ఉన్న నైపుణ్యాలను కనిపెట్టి, వెలికి తీసి వాటిని పరిచర్యకు పరిచయం చేసి వాడుకునేటట్లు ప్రోత్సహించాలి. తద్వారా తదుపరి తరం నాయకులు తయారవుతారు. ఈ ప్రయత్నాలన్నింటిలో దేవుడు మనకిచ్చే వాగ్దానం 2 కొరింథీ 15:58 ను స్వీకరిద్దాం.

**కె.డి.జెర్మియా,** షెపర్డ్ సెల్ సెక్రటరీ

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## పరిపక్వ క్రైస్తవుల సంకేతాలు

- అన్ని సమయాల్లో సత్యమే మాట్లాడతారు.
- మంచి శ్రోతలు, ఎక్కువగా వినటానికి ఇష్ట పడతారు.
- త్వరగా నొచ్చుకోరు.
- త్వరగా క్షమిస్తారు.
- నమ్మకస్థులు.
- సహాయకులుగా వుంటారు.
- ప్రార్థన, ఉపవాసం పట్ల ఆసక్తి ఎక్కువ.
- దేవుని వాక్యంపై ఆధారపడతారు.
- ఎంతగా దేవుడు వారిని హెచ్చిస్తే, అంతగా వినయ వంతులవుతారు.
- తమ్మును తాము నిరూపించుకోవడానికి ప్రయత్నించరు.
- త్వరగా పశ్చాత్తాపపడతారు.
- శాంతిని కోరుకుంటారు, ఆ మార్గాన్ని అవలంబిస్తారు.
- ప్రజలను ప్రేమిస్తారు, దయతో ఉంటారు.
- ఎప్పుడు మాట్లాడాలో, ఎప్పుడు మౌనంగా ఉండాలో వీరికి తెలుసు.
- జీవితానికి సంబంధించిన పలు అంశాల పట్ల అవగాహన ఉంటుంది.
- ప్రజలను గౌరవిస్తారు, వారి భావాలకు విలువ నిస్తారు.
- ఓపికతో ఉంటారు, త్వరగా కోపపడరు.
- దేవునికి భయపడతారు, ఎదుటివారిని గౌరవిస్తారు.
- తమ వద్ద ఉన్నదానితో సంతృప్తి చెందుతారు.
- మంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారు.
- ఆతిథ్యం ఇస్తారు.
- పలువిధ తప్పుడు బోధలచే మోసపోరు.
- మంచి అనుచరులు.
- త్యాగ నిరతిని కలిగి ఉంటారు.
- అనవసరంగా ముచ్చట్లు పెట్టరు, ప్రజలను హీనంగా చూడరు.
- వీరికి దృఢ విశ్వాసం ఉంటుంది.
- సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటారు, క్రమం తప్పకుండా చర్చికి వెళతారు.
- జీవితంలోని ప్రతి అంశంలోనూ యదార్థతతో ఉంటారు.
- సున్నిత మనస్కులు, పాపాన్ని ద్వేషిస్తారు.
- ఇతరుల కంటే తాము పవిత్రులమనేలా ప్రవర్తించరు.
- పరులతో పోటీపడరు.

మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి: నేను పరిణతి చెందిన క్రైస్తవుడనేనా?

"మీరు విశ్వాసంలో ఉన్నారో లేదో మీరే పరీక్షించుకోండి..." (2 కొరింథీ 13:5)

మిమ్మల్ని మీరు రూపుదిద్దుకోండి. క్రీస్తు మీలో ఉన్నాడనే విషయం మీకు గుర్తుంది కదా? ఏ ఏ విషయాల్లో బలహీనంగా వున్నారో గుర్తించి, వాటిని సరిదిద్దికునే మనసును ఇమ్మని దేవుని ప్రార్థించండి.

**సేకరణ: సురేష్ బాబు కొండేటి,** బ్లెస్సింగ్ యూత్ మిషన్, బిలాస్‌పూర్

# ప్రార్థనాంశాలు

## మే 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్లన్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**కూకట్‌పల్లి:** ఆఫ్‌లైన్ బైబిల్ స్టడీస్ ప్రారంభం, బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

క్రమమైన, అర్థవంతమైన బిబియస్, ఇబియస్, యంపిసిలు, కాలేజిలలో బైబిల్ స్టడీస్ ఆరంభానికి నూతన కాంటాక్ట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ - సునీల్ కుమార్ నీలం, సునీల్ మోజెస్, రాజు, క్రాంతి వివాహాల కొరకు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

సిస్టర్ జ్యోతి సుఖప్రసవం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, విద్యార్థుల పరీక్షలు మరియు భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** రెండవ ఫాలోఅప్‌కు హాజరైన 6 గురు, కంబైన్డ్ గ్యాదరింగ్‌కు హాజరైన 25 మంది విద్యార్థులను బట్టి, సిస్టర్ పార్వతి మరియు బ్రదర్ శ్రీధర్‌లకు దేవుడనుగ్రహించిన పాపను బట్టి, కొత్తగా వచ్చిన విద్యార్థులు పాల్, ప్రశాంత్, రమ్య, మేరిజోన్స్, వాణిశ్రీల కొరకు, పరిచర్యలో దేవుని నడిపింపు మరియు కాపుదల కొరకు, ఇయు, ఇజియఫ్‌లు ఫిజికల్‌గా బైబిల్‌స్టడీస్ కలిగియుంటున్నందుకు, విద్యార్థినీ విద్యార్థులకు బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, యల్‌టికి విద్యార్థుల సిద్ధపాటు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువు మరియు పరిచర్యలో చొరవ, కాంటాక్ట్ సెంటర్స్ ఫంక్షనల్ ఇయుగా ఎదుగునట్లు, బైబిల్ స్టడీస్ తీసుకొనుటకు గ్రాడ్యుయేట్స్ అందుబాటులో ఉండునట్లు, సిస్టర్ శోభా ఆరోగ్యం మరియు ఆమె వీసా కొరకు, గవర్నమెంట్ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్న సిస్టర్ స్వప్న ఆరోగ్యం, పరిచర్య, ఉద్యోగం మార్పులో దేవుని చిత్తంపై ఆధారపడుతున్న బ్రదర్స్ నాగు, రాజ్‌కుమార్‌ల కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇజియఫ్ ఫిజికల్‌గా జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, ఇబియస్, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, బాయ్స్ ఫాలోఅప్, గ్రాడ్యుయేట్స్ చొరవ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు, భవిష్యత్తు, సిస్టర్ మమత సుఖప్రసవం, సిస్టర్ శశికళకు చెన్నై నుండి హైదరబాద్‌కు ట్రాన్స్‌ఫర్ కొరకు ప్రార్థించండి.

**నాచారం:** ఇంతవరకు అందరికి దేవుని భద్రతను బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య కొరకు, అర్థవంతమైన పరిచర్య కొరకు, గ్రాడ్యుయేట్స్ సెటిల్‌మెంట్ కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** సిస్టర్ నాగలక్ష్మికు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం వచ్చినందుకు, సిస్టర్ స్రవంతి పి.హెచ్‌డి థీసిస్‌ను సబ్మిట్ చేసినందుకు స్తుతించండి.

విద్యార్థుల పరీక్షల కొరకు, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**వికారాబాద్:** పరిగిలో జరిగిన గాస్పల్ ప్రోగ్రాంను బట్టి స్తుతించండి.

పరిగి విద్యార్థులు – ప్రేమ్, యాదగిరి, శివా, శేఖర్, వికారాబాద్ విద్యార్థులు – ప్రవీణ్, సుకుమార్, మహేష్, జనార్థన్‌ల రక్షణ, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న నాగరాజ్, అరుణ్, చక్రీ, ఆనంద్, రవి కొరకు, సిస్టర స్వప్న సుఖప్రసవం, బ్రదర్ కరుణాకర్ ఆరోగ్యం, ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** సిలువ ఎందుకు? అనే అంశముపై వెబినార్‌ను నిర్వహించినందుకు స్తుతించండి.

ఇయు కమిటీ పిక్నిక్ కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** ఇంతవరకు దేవుని కాపుదల మరియు భద్రతను బట్టి, ప్రతి ప్రోగ్రాంలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

బ్రదర్ దేవిడ్ రవి స్టడీస్, పరీక్షలు, బ్రదర్ రాజు తల్లిదండ్రుల ఆరోగ్యం మరియు సోదరి వివాహం, బ్రదర్ రాజు మరియు సిస్టర్ సుష్మ ఉద్యోగం, ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, రెగ్యులర్ ప్రేయర్, క్వయిట్ టైం మరియు పరిచర్యలో చక్కగా ఇన్వాల్వ్ కాగలుగునట్లు, దివ్య స్టడీస్, బ్రదర్ పవన్ స్టడీస్, ఆర్థిక అవసరాలు మరియు ఆత్మీయ జీవితం కోసం ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

**రీజినల్ కో–ఆర్డినేటర్:** సహో.వేణు
**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:**
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
**స్టాఫ్:**
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్:** ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**వరంగల్:** ఇంతవరకు దేవుని కాపుదల, భద్రత, డిటి మంచిగా జరిగినందుకు, హాజరైన వారి రక్షణను బట్టి స్తుతించండి.

అందరి ఆత్మీయ జీవితం, ఇబియస్, బిబియస్‌లు అర్థవంతంగా కొనసాగునట్లు, బ్రదర్ వేణు మరియు సిస్టర్ ప్రశాంతిల కుమార్తె ఆరోగ్యం, నూతన ఇయు కమిటీ ఏర్పాటు, అవుట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**అశ్వరావుపేట:** ఇంతవరకు దేవుడు అందరికి కాపాడి, భద్రపరచినందుకు స్తుతించండి.

ఇజియఫ్, విద్యార్థుల బైబిల్ స్టడీ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**బొనకల్:** బ్రదర్ సుధాకర్‌కు ట్రాన్‌ఫర్‌యైనందుకు స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్స్ కాంటాక్ట్స్, కొత్త బైబిల్ స్టడీ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**భద్రాచలం:** బ్రదర్ ప్రభాకర్ చేయి ఆపరేషన్ మంచిగా జరిగినందుకు, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

బ్రదర్ ప్రభాకర్ త్వరగా కోలుకునేట్లు, సిస్టర్ క్రాంతి సుఖప్రసవం, సిస్టర్ సుధామణికి సంపూర్ణ ఆరోగ్యం, విద్యార్థినీల పరిచర్య, అవుట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సిస్టర్ మాధవి ప్రభాకర్ ఇంటర్వ్యూ, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఆరోగ్యం, ఉద్యోగాలు, చదువు కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

**రీజినల్ కో–ఆర్డినేటర్:** సహో. వెంకన్న
**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:** నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
**స్టాఫ్:**
కోదాడ – సహో.సి. హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్:** నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**హుజూర్ నగర్:** గత నెలలో జరిగిన డివిజనల్ ప్రేయర్ వాక్స్, సిస్టర్ శిరీషా ఆరోగ్యం కోలుకుంటున్నందుకు, సిస్టర్ హదాస్సా ప్రెగ్నెన్సీని బట్టి, ఇబియస్, క్రమంగా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్‌లు, అందరికి భద్రత, ఈ నెలలో జరిగిన ఉపవాస ప్రార్థనలు, క్రమంగా జరుగుతున్న ఉదయం – సాయంత్రం ప్రార్థనలను బట్టి స్తుతించండి.

విద్యార్థులు పరీక్షలకు సిద్ధపాటు, సిస్టర్ పావని మరియు సిస్టర్ బ్యూల కుటుంబ సమస్యల పరిష్కారం, టెట్ ప్రిపరేషన్, టెట్‌కు సిద్ధపడుతున్న బ్రదర్ నాగేశ్వరరావు కొరకు, పరిచర్యలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ చొరవ, విద్యార్థుల బైబిల్ స్టడీ, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్ తీసుకొనునట్లు, మేల్ గ్రాడ్యుయేట్స్ కూడా క్రమంగా సాయంత్రం ప్రార్థనలను కలిగియుండునట్లు, యల్‌టి క్యాంప్ సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** ఇంతవరకు దేవుడు కాపాడిన విధానం, డిటికి హాజరైన శ్రీవెన్నెల, రమ్య, శృతి, ఇమ్మానుయేల్, రాకేష్, ప్రశాంత్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరీక్షలు రాస్తున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులు, ఇబియస్, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థులు పరిచర్య దర్శనాన్ని అర్థం చేసుకొని పనిచేయునట్లు ప్రార్థించండి.

**నల్గొండ:** యంజియూ నుండి డిటికి హాజరైన 9 మంది విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇయు విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ పిల్లల చదువు, ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**శంకరపల్లి:** సిస్టర్ సునీత వివేక్‌కు దేవుడనుగ్రహించిన పాప, సిస్టర్ శాంతిరాజశేఖర్‌కు దేవుడనుగ్రహించిన పాపను బట్టి స్తుతించండి.

పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, తిమోతి గ్రంథంపై జరుగుతున్న బైబిల్‌స్టడీ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**జగిత్యాల:** జరిగిన ప్రేయర్ కాన్ఫరెన్స్‌ను బట్టి, పరిచర్య విశ్లేషణ మంచిగా జరిగినందుకు, హై ఫీవర్ నుండి సిస్టర్ రూత్ కోలుకున్నందుకు స్తుతించండి.

ఎయిమ్స్‌కు అనుగణంగా పరిచర్యలో ముందుకు కొనసాగునట్లు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు, కమిటీమెంబర్స్ అందరూ పరిచర్యలో తమకు అప్పగింపబడిన పనిని మంచిగా చేయునట్లు ప్రార్థించండి.

**జేఏన్‌టీయూ కొండగట్టు:** విద్యార్థినీ విద్యార్థులకు కాంపస్‌లో క్రమంగా ప్రార్థనలు జరుగుతున్నందుకు, కాంపస్ సెలక్షన్స్‌లో చివరి సం॥ం విద్యార్థులందరు ప్లేస్‌మెంట్స్ పొందుకున్నందుకు స్తుతించండి.

విద్యార్థులు దర్శనంతో పరిచర్య చేయునట్లు, కాంపస్‌లో సువార్తీకరణ, విద్యార్థులందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**కాటారం:** పిక్నిక్ మంచిగా జరిగినందుకు, దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

ఇంటర్ పరీక్షలకు సిద్ధపడుతున్న సంజీవని, రవళి కొరకు, జరగనున్న యల్‌టికి సిద్ధపాటు నిమిత్తం ప్రార్థించండి.

**కరీంనగర్:** ఇసి మంచిగా జరిగినందుకు, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

అందరికి ఆత్మీయ జీవితం, విద్యార్థులను పరిచర్యను దర్శనం కలిగి చేయునట్లు, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ పరిచర్య, చదువు, ఉద్యోగం బాలెన్స్ చేసుకొనునట్లు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** డిపిసి–2 అర్థవంతంగా జరిగినందుకు స్తుతించండి.

వచ్చే విద్యా సం॥ం పరిచర్య మరియు ఓపెన్ హోం కొరకు, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ దర్శనాన్ని కలిగి పరిచర్యలో ముందుకు వెళ్ళునట్లు ప్రార్థించండి.

**గోదావరిఖని:** జరిగిన గాస్పల్ ఈవినింగ్‌కు హాజరైన 33 మంది విద్యార్థులను బట్టి, హాజరైన వారందరూ అంగీరించినందుకు, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

అంగీకరించిన నూతన విద్యార్థుల కొరకు, సిస్టర్ షారోన్ సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**జమ్మికుంట:** బ్రదర్ రాజేందర్ వివాహం మంచిగా జరిగినందుకు, యాక్సిడెంట్ నుండి కాపాడబడిన బ్రదర్ రాజ్‌కుమార్ కుటుంబాన్ని బట్టి స్తుతించండి.

బిబియస్, ఇబియస్ ఆరంభం కొరకు, బ్రదర్ రాజ్‌కుమార్ తల్లికి యాక్సిడెంట్‌లో కాలు ఫ్రాక్చరైనందుకు త్వరగా కోలుకునేటట్లు ప్రార్థించండి.

**జేఏన్‌టీయూ మంథని:** ఇయు రూంను బట్టి, బ్రదర్ రమేష్ ట్రీట్‌మెంట్‌లో దేవుని సహాయాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య మంచిగా జరుగునట్లు, మొదటి సం॥ం విద్యార్థుల కాంటాక్ట్స్, బైబల్ స్టడీస్ కొనసాగునట్లు, ప్రేయర్ మీట్స్, పరిచర్య కొనసాగింపు కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్:
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**ఆర్మూర్:** డిటికి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్‌లు మరియు డొంకల్ గ్రామంలో ఇబియస్ క్రమంగా జరుగునట్లు, క్రమంగా ఇజియఫ్ జరుగునట్లు మరియు గ్రాడ్యుయేట్స్ అందరు మంచిగా వచ్చునట్లు, ఓపెన్ హోం మరియు స్టాఫ్ కుటుంబం అవసరం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్– రవి, సంధ్య, అరున్, శ్యాంల వివాహాల కొరకు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్–2:** భీంగంల్ మండలం నుండి డిటి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరీక్షల సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఇంతవరకు ఆందరికి దేవుని భద్రత, ఉదయకాలం జరుగుతున్న ప్రార్థనలు, విద్యార్థినీలకు మిని ఇసి జరిగినందుకు, డిపిసి మంచిగా జరిగినందుకు, అష్రియాకు సర్జరీ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, బ్రదర్ సాంబిరెడ్డి కుటుంబానికి ఆదరణ, బ్రదర్స్ సాంబిరెడ్డి మరియు సునీల్ కుటుంబాల షిఫ్టింగ్, పిల్లల అడ్మిషన్, సంతానం కొరకు ఎదురుచూస్తున్న సిస్టర్ వినోద నాగిరెడ్డి కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

**జహీరాబాద్:** బిబియస్, ఇజియఫ్‌లు క్రమంగా జరుగుతున్నందుకు, గ్రాడ్యుయేట్ బ్రదర్ గోపి కొత్తగా వచ్చినందుకు, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు, పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

ఎస్సీ, బిసి హాస్టల్స్‌లో స్టూడెంట్స్ కాంటాక్ట్స్, యంపిసిలు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, విద్యార్థి నాయకుల కొరకు, సిస్టర్ సునంద ఉద్యోగం మరియు కెరీర్, రంజోలులో బిబియస్ పునఃప్రారంభం, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలు, విద్యార్థుల పరీక్షలు, బ్రదర్ అనీల్ కెరీర్‌లో దేవుని సహాయం, పైడిగుమ్మల్‌లో బిబియస్‌ను దేవుడు ఆశీర్వదించునట్లు ప్రార్థించండి.

## UNIP Cell Prayer Points

1. To identify suitable graduate members for the cell.
2. To identify various pockets and opportunities for URBAN ministry across the state with a focus on Central Telangana region.
3. For ongoing morning prayers for Neighbours (first and last Friday).
4. For ongoing prayers for UNIP twice in a month.
5. For students from the Neighbors backgrounds to seek Jesus during this Ramadan fasting in their search for God.
6. Starting of Divisional English Bible Studies in Hyderabad.
7. Fellowship meeting for young graduates.
8. To carry out an Urban orientation program.

"భయము మరియు ప్రార్థన రెండు విరోధమైనవి, ఎక్కడైతే ప్రార్థన ఉంటుందో అక్కడ భయము ఉండదు."



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

జూన్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు మే **15**వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.



# మనసు రాసిన ఉత్తరం

ప్రియమైన అన్నయ్యకి, ఏ వాట్సాఫ్ మెసేజో, లేక టెక్ట్స్ మెసేజ్ పంపించడం వల్ల నా మనస్సులో ఉన్న భావాలను పంచుకోలేనని పించింది. మాట్లాడం వల్ల నేను కొన్ని మిస్సవుతానేమో? అని ఇలా నా మనసులోని భావాలను, తీసుకున్న నిర్ణయాలను నీతో పంచుకోవాలని చేసిన ప్రయత్నమే ఈ ఉత్తరం.

– చేగూడి శ్యామలా కృపారావ్

అన్నా! నీకు గుర్తుందా? నేను ఇంటర్ మొదటి సం॥ చదువుతున్నప్పుడు అదే కాలేజిలో నువ్వు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నావు. తమ్ముడు శీనూ... అంటూ ఎంతో ప్రేమగా నన్ను పిలిచేవాడవి. మనిద్దరి మధ్య ఎలాంటి బంధం లేకపోయినా సొంత తమ్ముడిలా నన్ను చూసేవాడివి, పిలిచేవాడివి. నా స్టడీస్ గురించి, ఆరోగ్యం గురించి, ఆర్థిక విషయాలు, కుటుంబ విషయాలు అన్నీ అడిగి తెలుసుకొనేవాడివి. నీ పాకెట్ మని తీసుకొని నాకెన్నో సార్లు సాయం చేశావు. అన్ని విధాల నన్ను ఎంకరేజ్ చేస్తూ సపోర్ట్ చేశావు. నన్ను ఇసికి తీసుకెళ్ళావు. బైబిల్ స్టడీస్‌కు తీసుకెళ్ళావు. డి.టి క్యాంపుకు అటెండయ్యి. నేను దేవునికి మంచి శిష్యునిగా ఉండాలని ఎంత తపనపడ్డావు, ప్రార్థించావు. నేను డి.టికి అటెండయ్యాక... కొద్ది రోజుల్లోనే నీ స్టడీస్ అయిపోయి.. పిజీ కోసం వేరే ప్రాంతానికి దూరంగా వెళ్ళిపోయావు. అయినా వారానికి ఒక్కసారైనా కాల్ చేస్తూ నన్ను ఎంకరేజ్ చేస్తున్నావు. అన్ని విషయాలు తెలుసుకొని ప్రార్థిస్తున్నావు. చాలా థ్యాంక్స్ అన్న! నాపట్ల నీకున్న ప్రేమ, కేర్ నేను మరువలేనిది.

ప్రస్తుతం నా పరిస్థితి ఏంటంటే నువ్వు నన్ను నమ్మినట్లుగా, నువ్వు ఆశించినట్లుగా నా జీవితం లేదు. లోకం పూర్తిగా నానుండి పోలేదు. ప్రభువుకు దూరంగా, లోకానికి దగ్గరగా నేను కొట్టుమిట్టాడుతున్న సమయంలో నన్ను స్టూడెంట్ కమిటీలో ఉంచారు. మిగతా సూడెంట్స్‌ని 'నీలాగా' కేర్ తీసుకోలేక పోతున్నానన్న భావన, ఏదో ఆర్టిఫిషియల్‌గా కలవడం, మాట్లాడటం, బైబిల్ స్టడీస్‌కు ఆహ్వానించడం

> “ నా యిష్టాలను వదలి, దేవుడికి ఇష్టమైన వాటిని చేయడం అలవాటు చేసుకొన్నాక నా హాబిట్స్ అన్నీ మారిపోయాయి

మొక్కుబడిగానే జరుగుతుంది. నా ఆత్మీయ స్థితి నాకే మాత్రం తృప్తినివ్వడం లేదు. అలవాటుగా, పొరపాటుగా నేను చేస్తున్న తప్పులను పరిశుద్ధాత్మ దేవుడు గుర్తుచేస్తూ గద్దిస్తున్నా... మామూలుగానే ఉంటూ దాటవేస్తున్నాను. ప్రేమించిన అమ్మాయి, ఇష్టమైన సినిమాలు, ఫోన్‌లో సమయమే తెలియకుండా మాట్లాడే 'గాసిప్' వీటి నుండి ఇప్పటికే బయటికి రాలేకపోతున్నాను. నేను ఇంకా పాపంలోనే జీవిస్తున్నాను అనే... బాధ ఒకవైపు... ఒక ఇయూ స్టూడెంట్‌గా నా క్లాస్‌మేట్స్‌ని, జూనియర్స్‌ని ప్రభువులోకి నడిపించాల్సిన పరిస్థితి ఒకవైపు... ఇలా ఒకదానికొకటి పొంతన లేని భావనలతో కొట్టు మిట్టాడుతున్న సమయంలో... అనుకోని విధంగా... జరిగిందా సన్నివేశం.

ఒక తమ్ముడు నేనున్న పరిస్థితుల్లోనే జీవిస్తూ... నా దగ్గరికి కాన్సిలింగ్‌కు వచ్చాడు. ఆ తమ్ముడు షేర్ చేసుకొన్న విషయాలు రోజూ నేను స్ట్రగుల్ అయ్యేవే. ఏమి చెప్పాలబ్బా అని ఆలోచిస్తూ వింటున్నాను.

" నువ్వు అదే పాపంలో జీవిస్తున్నావు, నటిస్తున్నావు. గుడ్డివాడు మరో గ్రుడ్డివాడికి త్రోవ ఎలా చూపగలడు? ఇద్దరూ గుంటలో పడుతారు కదా" అనే నా మనసాక్షి గద్దింపుతో ఎంతో కలవరానికి గురయ్యి... తమ్ముడూ నీ కోసం ప్రార్థిస్తాను. దేవుడే మనకు మంచి పరిష్కారం ఇస్తాడు అని చెప్పి, వెళ్ళి... చాలా దుఃఖిస్తూ పార్థించాను. నా వేషధారణను, నటనా జీవితాన్ని క్షమించమంటూ... ప్రేమించిన అమ్మాయి విషయంలో నేనెలాంటి నిర్ణయం తీసుకోవాలో సాయం చేయమంటూ దేవుని కన్నీళతో వేడుకొన్న. ఇదంతా జరిగిన సరిగ్గా వారానికి నాకు ఆ అమ్మాయి నుండి కాల్ వచ్చింది. నన్ను మర్చిపో! నా తల్లిదండ్రుల మాట విని, వారు చెప్పిన విధంగా ఉండాలను కుంటున్నాను. నన్ను ఇంక ఏ విషయంలో డిస్టర్బ్ చేయకు అని ఎంతో కఠినంగాను, ఖచ్చితంగా మాట్లాడి ఫోన్ కట్ చేసింది.

ఒక పెద్ద భారం నా నుండి తొలగిపోయినట్లు చాలా రిలీఫ్ అయ్యాను. చాలా సంతోషమయ్యింది. దేవుడికి వందనాలు చెల్లించాను. మళ్ళీ మళ్ళీ నేను ఇటువంటి ఆకర్షణలో పడకుండా పట్టుకొమ్మని అర్థించాను. వృధాగా సమయం గడుపుతూ 'గాసిప్' మాట్లాడే ఆ విలువైన సమయాన్ని కౌన్సిలింగ్ చేయడానికి ఉపయోగించాను. ఇష్టమైన సినిమాలు చూసే పరిస్థితి నుండి మిషనరీ బయోగ్రఫీలు చూడడం అలవాటు చేసుకున్నాను. స్టేటస్... మెసేజెస్... ఫేస్‌బుక్... ఇన్‌స్టాగ్రం... చెక్ చేసుకొనే సమయాన్ని వాక్యం చదవడం, రెఫరెన్స్ బుక్స్‌ను చూడటం వంటివి చేయడం వలన వాటిని ఓవర్‌కమ్ చేశానన్న. ఇలా నా యిష్టాలను వదలి, దేవుడికి ఇష్టమైన వాటిని చేయడం అలవాటు చేసుకొన్నాక నా హాబిట్స్ అన్నీ మారిపోయాయి. ప్రాక్టికల్ టాక్స్ తీసుకోవడం మొదలుపెట్టా. నా లైఫ్‌లో నేను ఎదుర్కొన్న పరిస్థితులనే ప్రాక్టికల్ టాక్స్‌లో అడగడం, స్టూడెంట్స్ నుండి వచ్చే జవాబులు... వాటికి పరిష్కారం దేవుని నుండి పొంది చెప్పడం వలన అవి చాలా ప్రాక్టికల్‌గా, లైవ్‌లీగా ఉంటున్నాయి. నీవు ఆ రోజుల్లో నాలో వేసిన విత్తనాలు అప్పుడు మొలకెత్తినా... ఇప్పుడు క్రొత్తగా చిగురిస్తూ.... ఎదుగుతున్నాయి. వేరుతన్ని ఎదగడానికి దేవుడు ఎంతో సాయం చేస్తున్నాడు. థాంక్స్ అన్న!

అన్నా! ఇక ఉంటానే, నీ ప్రియ తమ్ముడు శీనూ.

**చేగూడి శ్యామలా కృపారావ్,** టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి. జోన్



# డాన్ రిచర్డ్‌సన్
## ఇండోనేషియాకు మిషనరీ

– రూత్ వినయ్

"సావి" ప్రజలు ప్రాచీన నెదర్లాండ్‌లో ఉన్న న్యూగినియా (ప్రస్తుతం పపువా, ఇండోనేషియా) ప్రాంతానికి చెందిన వారు. ఒకప్పుడు వారు పరమ కిరాతకులు మరియు నరమాంస భక్షకులు. వారి మధ్యకు 1962లో డాన్ రిచర్డ్‌సన్ తన భార్యతో సహా వెళ్ళి వారి జీవిన గతినే మార్చివేశాడు. వారు మారడానికి అతను చేసిన అమోఘమైన పని – శాంతి శిశువును వారికి బహూకరించడమే! ఆ శాంతి శిశువు అందించిన ప్రేమ, సేవ, ఆత్మీయత ఆ ప్రజలను పూర్తిగా మార్చివేసింది.

### డాన్ రిచర్డ్‌సన్ యొక్క ప్రారంభ జీవితం

డాన్ రిచర్డ్‌సన్ 1935లో కెనడాలో జన్మించాడు. డాన్ తన ప్రారంభ సంవత్సరాలను ప్రిన్స్ ఎడ్వర్డ్ ద్వీపంలోని షార్లెట్‌టౌన్‌లో గడిపాడు. హైస్కూల్ పూర్తి చేసిన తర్వాత, డాన్ కెనడాలోని అల్బెర్టాలోని ప్రైమరీ బైబిల్ స్కూల్‌కు వెళ్లాడు. 1952 యూత్ ఫర్ క్రైస్ట్ ర్యాలీలో, అతను కరోల్ జాయ్ సోడర్‌స్ట్రోమ్‌ను కలిశాడు. కరోల్ గురించి డాన్ దృష్టిని ఆకర్షించిన ఒక విషయం ఏమిటంటే, ప్రపంచ మిషన్స్ పట్ల మరియు అన్నిటికీ మించి యేసును ప్రేమించాలనే ఆమె నిబద్ధత. బైబిల్ స్కూల్ నుండి పట్టభద్రుడయ్యాక, డాన్ సమ్మర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లింగ్విస్టిక్స్‌కి వెళ్ళాడు. కరోల్ రిజిస్టర్డ్ నర్సుగా పట్టా అందుకుంది. వారిద్దరూ మిషనరీలుగా వెళ్ళాలని నిశ్చయించుకున్నారు.

### ఇండోనేషియాలోని సావి తెగకు వెళ్ళుట

ఇండోనేషియాలోని ఇరియన్ జయకు చెందిన సావి తెగ ద్రోహానికి మరియు మోసానికి ప్రసిద్ధి చెందింది. వారు చుట్టుపక్కల గిరిజనులతో స్నేహం చేస్తారు. వారు తెగ సభ్యునికి ఆహారం ఇచ్చి వారి నమ్మకాన్ని పొందడానికి వారిని విందుకు ఆహ్వానిస్తారు. వారి విశ్వాసం పొందినప్పుడు, తెగ ప్రజలు దాడి చేసి ఆ సభ్యుడిని చంపుతారు. తరువాత ఆ వ్యక్తి మాంసాన్ని తింటారు. రిచర్డ్‌సన్ దంపతులు మిషనరీలుగా ఈ తెగ వద్దకు వెళ్ళారు. ఈ తెగను చేరుకోవడానికి వారు తీసుకుంటున్న గొప్ప రిస్క్ గురించి వారికి తెలుసు, కానీ సువార్తతో వారిని చేరుకోవడం విలువైనదని కూడా వారికి తెలుసు.




సావి తెగల మధ్య పరిచర్య కఠినమైనది. సావికి చెందిన ఒక ఉపాధ్యాయుని సహాయంతో, అతను సావి తెగ భాషలో మాట్లాడటం నేర్చుకున్నాడు.

ప్రతిగా, అతను సావి తెగకు గొడ్డలి వంటి సాధనాలను ఎలా ఉపయోగించాలో నేర్పించాడు. కరోల్ సావి తెగలో అనారోగ్యాన్ని చూసుకోవడానికి క్లినిక్‌లను ప్రారంభించారు. డాన్ భాష అనర్గళంగా మాట్లాడగలిగిన వెంటనే, అతను సువార్తను వివరించడానికి ప్రయత్నించాడు. తెగవారు మర్యాదగా విన్నారు. అయినప్పటికీ, ప్రజలు యేసును హీరోగా చూడలేదు, కానీ యేసుకు ద్రోహం చేసినందుకు జుడాస్‌ను హీరోగా చూశారు. ఇది డాన్‌కు షాక్ ఇచ్చింది. సావి తెగ మనస్తత్వంతో, అతను వారితో సువార్తను ఎలా పంచుకోవాలి? అని డాన్ తనలో తాను మథనపడ్డాడు.

### తెగల మధ్య యుద్ధం

సావి ప్రజలు వివిధ సమూహాలుగా విడిపోయారు. రిచర్డ్సన్‌తో ఉన్న ప్రత్యేక సమూహం చుట్టుపక్కల తెగకు వ్యతిరేకంగా యుద్ధానికి వెళ్ళింది. యుద్ధం నెలల తరబడి సాగింది. రిచర్డ్సన్ దంపతులు గాయపడిన వారికి వైద్య సహాయం చేసారు. యుద్ధం తర్వాత మతప్రచారం జరగలేదు, రిచర్డ్సన్‌లు తమ పరిచర్య ముగింపులో ఉన్నారు. అప్పటి వరకు వారి జ్ఞానం పైనే ఆధారపడి పనిచేశారు. వారు దేవునిపై ఆధారపడి ముందుకు వెళ్ళాలని నిశ్చయించారు. రిచర్డ్సన్ ఒక ప్రతిపాదన చేసాడు. రెండు సావి తెగలు తమలో తాము పోట్లాడుకోవడం మానేయాలి లేదా వారు అక్కడినుండి వెళ్లిపోతామని వారికి చెప్పారు. సావి తెగ వారు ఔషధాలతో పాటు తాము నేర్చుకున్న పనిముట్ల వినియోగం కారణంగా, రిచర్డ్సన్‌లు వారితోపాటు ఉండాలని కోరుకున్నారు.

### శాంతి శిశువు ఒప్పందం

రిచర్డ్సన్ ఏర్పాటుచేసిన శాంతి శిశువు వేడుకలో



పాల్గొనడానికి రెండు తెగలు కలిశాయి. శాంతి శిశువు వేడుకలో వివిధ తెగల ప్రజలు ఒకచోట కలుసుకున్నారు మరియు నాయకులు వారి ఏకైక కుమారుడిని మార్పిడి చేసుకున్నారు. గిరిజనులు ఎలాంటి ద్రోహానికి గురికాకుండా ఉండే ఏకైక సందర్భం ఇదే. పిల్లలు జీవించి ఉన్నంత కాలం గిరిజనులు ప్రశాంతంగా ఉంటారు. రిచర్డ్సన్ ప్రతిపాదించిన ఈ ఒప్పందానికి ఆ తెగల వారు అంగీకరించారు.

### విమోచన సారూప్యత

సువార్తను వ్యాప్తి చేయడానికి డాన్ ఈ సారూప్యతను ఉపయోగించాడు. యేసు అంతిమ శాంతి శిశువు అని ఆయన అన్నారు. యేసు జీవించి ఉన్నంత కాలం శాంతి ఉంటుంది. దీని నుండి, డాన్ విమోచన సారూప్యత యొక్క మిషన్ సిద్ధాంతంతో ముందుకు వచ్చాడు. సమయం వచ్చినప్పుడు వాటిని తన వైపుకు ఆకర్షించడానికి దేవుడు ప్రతి సంస్కృతికి ఒక సారూప్యతను కలిగి ఉంటాడని అతను వాదించాడు. దీని నుండి, అపూర్వమైన సంఖ్యలో సావి ప్రజలు యేసును తెలుసుకున్నారు. మతమార్పిడుల సంఖ్య పెరగడంతో, ఒక చర్చి నిర్మించబడింది. డాన్ కొత్త నిబంధనను సవుయ్‌లోకి (సావి భాష) అనువదించాడు. ఇతర మిషనరీల ద్వారా సహాయం అందుతూనే ఉంది. క్రొత్త క్రైస్తవులకు సహాయం చేయడానికి వారు వైద్య సామాగ్రి మరియు ఇతర సామగ్రిని (ఉపకరణాలు వంటివి) తెచ్చారు.


### వారసత్వం

సావి ప్రజల సాక్ష్యం ద్వారా, చుట్టుపక్కల ఐదు తెగలవారు యేసు వద్దకు వచ్చారు. హత్యలు మరియు వ్యాధులు లేకుండా వారి జీవితం యొక్క ఆయుష్షు పెరిగింది. 50 సంవత్సరాల తర్వాత డాన్ మరియు అతని కుమారుడు పాల్ ఆ తెగకు వెళ్ళినప్పుడు, అక్కడ డాన్ మిషనరీగా ఉన్నప్పటి నుండి ఉన్న ప్రజలు ఇంకా జీవించి ఉన్నారు. వారిలో కొందరు 70 ఏళ్లలోపు వారే. ఆ తెగల మధ్య విద్వేషాలు తొలగి పోయాయి. ఇక సావి ప్రజలు ద్రోహులు కాదు. వివిధ తెగల ప్రజలు ద్రోహానికి భయపడకుండా ఒకే చర్చి క్రింద కలుసుకుంటు౦9999్నారు. యువతరాలకు చర్చి పురోగతి కొరకు మరియు నాయకత్వ పాత్రలు చేయాలనే కోరిక ఉంది. వారు మిషనరీలు రాకముందు చేసే పాత పద్ధతులకు తిరిగి వెళ్లాలని కోరుకోలేదు,

బదులుగా తమ తండ్రులు తమకు బోధించిన విశ్వాసంలో కొనసాగాలని కోరుకున్నారు.


## రీజియన్స్ బియాండ్ మిషనరీ యూనియన్

మిషనరీలు సువార్తతో ఇతర వ్యక్తులను చేరుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా విమోచన సాదృశ్యం అనే భావన ఉపయోగించబడింది. 1962లో, డాన్ మరియు కరోల్ ఆరు నెలల వయసున్న స్టీఫెన్‌తో కలిసి 'రీజియన్స్ బియాండ్ మిషనరీ యూనియన్' (ఇప్పుడు వరల్డ్ టీమ్) స్పాన్సర్‌షిప్‌లో మిషనరీ వృత్తిని ప్రారంభించారు. శిలాయుగం తెగకు చెందిన, ద్రోహాన్ని ఆదర్శంగా తీసుకున్న నరమాంస భక్షకుల మధ్య సావిలో వారు 15 సంవత్సరాలు పనిచేశారు. డాన్ మరియు కరోల్ సంఘాలను స్థాపించారు, వర్ణమాల రూపకల్పన చేశారు, సావికి చదవడం నేర్పించారు మరియు కొత్త నిబంధనను వారి మాతృభాషలోకి అనువదించారు. కాలక్రమేణా, మరియు అనేక మంది మిషనరీ సహోద్యోగుల ప్రమేయంతో, సావీలలో చాలా మంది క్రీస్తు వద్దకు వచ్చారు. యుద్ధం మరియు నరమాంస భక్షకులను సువార్త శాంతి మరియు మంచి సంకల్పంతో భర్తీ చేసింది.




## డాన్ యొక్క రచనలు

డాన్ తన మొదటి పుస్తకం 'పీస్ చైల్డ్' (రీగల్ బుక్స్, 1974) లో సావి ప్రజలలో సువార్త పరిచర్యను వివరించాడు. ఇది ప్రచురించబడిన తర్వాత రీడర్స్ డైజెస్ట్ కండెన్స్డ్ బుక్‌గా ఎంపికైంది. 'పీస్ చైల్డ్' అనే ఈ పుస్తకం అనతికాలంలోనే బెస్ట్ సెల్లర్‌గా మారింది. డాన్ మరియు కరోల్ నటించిన అదే పేరుతో ఉన్న డాక్యుమెంటరీ చిత్రం ఉత్తర అమెరికా అంతటా మిషన్ సమావేశాలలో ప్రదర్శించబడింది.




డాన్ యొక్క రెండవ పుస్తకం, 'లార్డ్స్ ఆఫ్ ది ఎర్త్' (రీగల్ బుక్స్, 1977), ఇద్దరు మిషనరీ సహోద్యోగుల బలిదానం, ఒక విమాన ప్రమాదం మరియు మరొక "విమోచన" యొక్క సన్నివేశాలను వివరించింది.

డాన్ యొక్క మూడవ పుస్తకం, 'ఎటర్నిటీ ఇన్ దేర్ హార్ట్స్', ప్రపంచంలోని వందలాది సంస్కృతులలో శతాబ్దాలుగా సర్వోన్నత దేవుడు అనే భావన ఎలా ఉంటుందో డాక్యుమెంట్ చేసింది. అనేక సెమినరీలు మరియు బైబిల్ కాలేజీలలో "పాఠ్యాంశం" అయ్యింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దేవుడు "లోకానికి సువార్తను సిద్ధం చేసాడు," మరియు "సువార్త కోసం ప్రపంచాన్ని సిద్ధం చేసాడు" అనే నినాదం ద్వారా కొత్తగా ప్రేరేపించబడ్డారు.

1977లో డాన్ వరల్డ్ టీమ్ ద్వారా సార్వత్రిక పరిచర్యను ప్రారంభించాడు. ఉత్తర అమెరికా మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అనేక సమావేశాలలో ప్రసంగించాడు. యుఎస్ సెంటర్ ఫర్ వరల్డ్ మిషన్ స్థాపనలో సహాయం చేయడానికి రాల్ఫ్ మరియు రాబర్టా వింటర్ రూపొందించిన "ప్రపంచ క్రైస్తవ ఉద్యమంపై దృక్కోణాలు" కోర్సులో డాన్ తరచుగా సహకరిస్తూ ఉపన్యాసకుడిగా మారాడు. డాన్ బయోలా విశ్వవిద్యాలయం నుండి సాహిత్యంలో గౌరవ డాక్టరేట్ పొందారు. 2004లో కరోల్ జాయ్ మరణించింది. తన జీవితమంతా పరిచర్యలో పరుగెత్తి, మిషనరీ ప్రోత్సాహకరుడిగా క్రొత్త వరవడిని స్థిరపరచిన డాన్ రిచర్డ్‌సన్ మెదడు క్యాన్సర్‌తో ఫ్లోరిడాలోని ఓర్లాండోలో తన జీవిత పోరాటాన్ని ముగించి ప్రభువు సన్నిధికి చేరాడు.

## ముగింపు

డాన్ పుస్తకాలు మరియు బోధనలు మిషనరీ ఉద్యమం వైపు రెండు తరాలను ప్రభావితం చేయడానికి సహాయపడ్డాయి. డాన్ యొక్క తదుపరి రచనలు 'సీక్రెట్స్ ఆఫ్ ది ఖురాన్', 'హెవెన్ విన్స్' మరియు 'ఎ మ్యాన్ ఫ్రమ్ అనదర్ వరల్డ్'తో సహా ఇతర రచనలు వేదాంత మరియు కాస్మోలాజికల్ ఆసక్తి ఉన్న ఇతర రంగాలను అన్వేషిస్తాయి. 'నెవర్ ది సేమ్' అనే చిన్న స్ఫూర్తిదాయక చిత్రం సావి ప్రజలలో డాన్ మరియు కరోల్ వచ్చిన 50 సంవత్సరాల తర్వాత సువార్త యొక్క కొనసాగుతున్న ప్రభావాన్ని విశ్లేషిస్తుంది.



తన సువార్త పరిచర్యతో పాటు, డాన్ న్యూగినియాలోని గిరిజన జీవిత దృశ్యాలను చిత్రించడం, రన్నింగ్ మరియు చెస్ టోర్నమెంట్ నిర్వహించడం, 33 మందితో కలిసి 14,000 అడుగుల ఎత్తులో ఉన్న శిఖరాగ్రాలను చేరుకోవడం మరియు తన ప్రియమైన కుటుంబంతో సమయం గడపడం వంటి కార్యక్రమాలు ఆనందించారు. డాన్ యొక్క నలుగురు పిల్లలు కూడా మిషనరీ పరిచర్యలో పాల్గొన్నారు, వారిలో ముగ్గురు ఇండోనేషియాలో ఉన్నారు. డాన్ కుమారుడు స్టీవ్ ఓర్లాండోకు చెందిన పయనీర్స్ సంస్థ అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. డాన్ యొక్క స్మారక సేవ, తరువాతి తరం పపువాన్ చర్చి నాయకులు మరియు మిషనరీలకు ప్రయోజనం చేకూర్చే స్మారక నిధి మరియు చారిత్రాత్మక ఫోటోలు మరియు గిరిజన ఆకర్షణీయమైన పెయింటింగ్‌లను వారి కుటుంబం అందించిన వెబ్‌సైట్ peacechildlegacy. com లో చూడవచ్చు:

అత్యంత సాహసోపేతమైన ఈ జీవితగాథ పుస్తకాన్ని చదవండి. క్రీస్తు ప్రేషిత పరిచర్యలో మీవంతు సహాయసహకారాలు అందించండి.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనురుల నుండి మరియు గాస్పల్ లిటెరేచర్ వారు 1974లో ప్రచురించిన 'శాంతి శిశువు' అను పుస్తకము నుండి సేకరించబడినది)

---

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

••••••••••••••

## ఏప్రిల్ '22 పజిల్ - కొలొస్సయులకు (1 - 4 అధ్యాయాలు)

జవాబులు

**అడ్డం**

1. సమాధానపరచుకొనవలెనని
5. ప్రభుత్వములైనను
6. విరోధముగాను
7. శరీర విషయములో
9. కృపాసహితముగా
11. చక్కని
13. భూసంబంధమైన
15. పక్షపాతము
16. నిష్ఠురపెట్టకుడి
17. మాట వినుడి


**నిలువు**

1. సమసత ప్రధానులకు
2. నవీన స్వభావమును
3. నిర్దోషులుగాను
4. విధేయులై
8. విమోచన
10. కృతజ్ఞులైయుండుడి
12. నివసింపనియ్యుడి
14. సంపూర్ణ జ్ఞానము

విజేత: మహేశ్వరి, స్టడీ సెంటర్

# మే '22 పజిల్

## ఫిలిప్పీయులకు (1 - 4 అధ్యాయాలు)




**అడ్డం**

1. దేనిని చేత పట్టుకొని లోకమందు జ్యోతులవలె కనబడతారు?
3. ------------- ను యేసు నామమున వంగునట్లు దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను. (కుడి నుండి)
5. పౌలు శరీరముతో జీవించుటయే తనకున్నది. ఆ విషయంలో తనేమి కొరుకొంటున్నాడో తోచలేని స్థితిలో ఉన్నాడు.
7. చింతపడవద్దు కానీ ప్రతి విషయంలో ప్రార్థన ------ చేత కృతజ్ఞతాపూర్వకముగా విన్నపములను దేవునికి తెలియజేయాలి.
8. పౌలు తనకున్నవాటిని దేనితో సమానముగా ఎంచుకొనుచున్నాడు?
10. దేని చొప్పున దేవుడు క్రీస్తు యేసు నందు మహిమలో ప్రతి అవసరమును తీర్చును?
11. సిలువకు శత్రువులుగా ఉన్న వారికి నాశనమే ఏమౌతుంది?
12. దీని మూలంగా ఫిలిప్పీయులు ప్రభువు నందు స్థిర విశ్వాసము గలవారైనారు. (కుడి నుండి)
13. దేవుడు ఉన్నతమైన పిలుపుకు కలిగేది ఏమిటి? దాని కోసమే పౌలు గురి యొద్దకు పరుగెత్తుచున్నాడు.
15. భయముతోను, వణకుతోను దేనిని కొనసాగించుకోవాలి?
17. పౌలు వంశం ఏది?
19. పౌలు శరీరముతో ఈ విధముగా ఉంటేనే ఫలసాధనమైన యెడల నేనేమి కోరుకొందునో అది తోచలేదంటున్నాడు.
20. పౌలు ఏ ప్రాంతంలో ఉన్నప్పుడు ఫిలిప్పీయులు మాటి మాటికి అతని అవసరాలు తీర్చారు?

**నిలువు**

1. సహకారుల పేరులు ఎందులో వ్రాయబడియున్నవి.
2. పౌలు ఇది రావలెనని అపేక్షించి చెప్పాడు. (క్రింద నుండి)
4. పౌలుకు సంభవించిన సువార్త మరి ఎక్కువగా ఏమవ్వాలని సమకూడెను?
6. సొంత కార్యములు చూడక మరి ఏమి చూడవలెను? (క్రింద నుండి)
9. దేనిని బట్టి, బహుమానము పొందవలెనని పౌలు గురి యొద్దకే పరుగెత్తుచున్నాడు?
14. పౌలు గోత్రము ఏది? (క్రింద నుండి)
16. సిలువ మరణము పొందునంతగా విధేయత చూపుటకే యేసు తన్ను తాను ఏమి చేశాడు? (క్రింద నుండి)
18. ప్రభువు నందు ఏకమనసు గలవారై యుండుడని పౌలు బతిమాలుకొన్నాడు. వారిలో ఒకరు.

వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టీయస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"దైవజనుడా, నీవైతే వీటివి విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును సంపాదించుకొనుటకు ప్రయాసపడుము. ఈ వాక్య భాగంలో పౌలు తర్కములను, వాగ్వాదములను, వ్యర్థవివాదములును, ధనాపేక్షలను విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును సంపాదించుకొనుటకు ప్రయాసపడుము" అని తెలియచేస్తున్నాడు (1 తిమోతి 6:4-11). విసర్జించకపోతే కలిగే పరిణామాలు: గర్వము, అసూయ,కలహము, దూషణలు, దురనుమానములును, శోధన, ఉరి, అవివేక యుక్తములును హానికరములునైన అనేక దురాశలు, నష్టము, నాశనము, కీడు (4,7 వచనములు). పరిణామాలు చాలా తీవ్రంగానే ఉన్నాయి. అందుకే పౌలు వీటి నుండి పారిపోమంటున్నాడు. అయితే, 6 సంపదల కొరకు ప్రయాసపడమని, వెంటాడమని ఆజ్ఞాపిస్తున్నాడు - నీతి భక్తి విశ్వాసము ప్రేమ ఓర్పు సాత్వికము (11 వ). ఇవి సంపదలు అని చాలా మంది విశ్వాసులకు కూడా తెలియదు. అందుకే, అనేక తీవ్ర పరిణామాలకు దారి తీసే సంపదలు కానీ వాటి కొరకు వెంటాడుతున్నారు. దైవజనుడా, నీ ప్రయాస దేనికొరకు? నీవు దేనిని వెంటాడుతున్నావు? దేవుడు మనకు జ్ఞానం అనుగ్రహించాడు. జ్ఞానయుక్తంగా మన సామర్థ్యాన్ని వినియోగించి మనం నీతిని, భక్తిని, విశ్వాసమును, ప్రేమను, ఓర్పును, సాత్వికమును సంపాదిద్దాం. దేవుడు మన సంపాదనను పెంచి అయన నామమును ఘనపరచుకొనును గాక! దేవుడు మనలను మెండుగా దీవించును గాక!

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్‌లో బ్యాలెన్స్ **'జీరో'** చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరత ఉంది ?

**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బ్యాలెన్స్‌ను **'జీరో'** చేయాలని మంచి ఆలోచన కలిగియున్నారు, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. స్టడీ సెంటర్‌లో అత్యవసర సెప్టిక్ ట్యాంక్ పనుల నిమిత్తం కావలసిన రూ. 2.3 లక్షల కొరకు
3. 2 క్రొత్త స్టాఫ్ ఫ్యామిలీలు, 3 స్టాఫ్ కోఆర్డినేటర్స్ అవసరం కొరకు
4. స్టడీ సెంటర్‌కు అవసరమైన 'మల్టీ ఫంక్షన్' ప్రింటర్ నిమిత్తం కావలసిన రూ. 2 లక్షల కొరకు
5. జూన్ మొదటి వారంలో స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ (ఫేజ్-1)కు చెల్లించాల్సిన రూ. 65,000 (సుమారుగా) కొరకు

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Apr-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 5,72,026.00 | Field Staff Salaries | 4,38,708.84 |
| Staff Support | 81,300.00 | Office Staff Salaries | 1,30,113.24 |
| Deficit | 7,733.80 | Missionary Upholders Trust (Payable) | 3,100.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Gratuity Fund | 16,000.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs & MaintMaintenance | 19,137.72 |
| Total | 6,61,059.80 | Total | 6,61,059.80 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,00,080.00 | UESI | 2,00,080.00 |



# దగ్గరగా చేరుతా

దినదినంబు యేసుకు దగ్గరగా చేరుతా
అనుక్షణంబు యేసునే నా – మదిలో కోరుతా
ఎల్లప్పుడు యేసువైపు కన్నులెత్తి పాడుతా
పరమ తండ్రి నీదు మాట – బలముతోడ సాగుతా

1. మారిపోయే లోకమందు మనుజులెంతో మారినా
మారునా ప్రభు యేసు ప్రేమ ఆశతోడ జేరనా

2. ఎన్నడు ఎడబాయడు – నన్ను – విడువడు ఏ మాత్రము
ప్రభువే నాకు అభయము – భయ – పడను నేనేమాత్రము

3. దైవ వాక్యం – జీవవాక్యం – అనుదినంబు చదువుతా
ప్రభువు మాట – నాదుబాట – విభునితో – మాట్లాడుతా

4. పరిశుద్ధముగ అనుకూలముగా – జీవయాగమై నిలిచెదా!
సిలువ మోసి – సేవ చేయు – యేసుతోనే – కదులుతా

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)